ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

SUNDAY 14TH SEPTEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 168 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 14 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 168 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి ఔదార్యం

అంధ బాలుడి కుటుంబానికి అండ

ఏడున్నర లక్షల చెక్కు అందచేత



## కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా

# సాధించాల్సిందే

-తెలంగాణకు 904 టీఎంసీల నీటి వాటాను రాబట్టాల్సిందే

-కృష్ణా జలాల ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించాలి

-న్యాయనిపుణులు, అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం



**హైదరాబాద్,సెప్టెంబరు13** :కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించి తీరాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి న్యాయ నిపుణులను, ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను అప్రమత్తం చేశారు. కృష్ణాలో నికర జలాలైనా, మిగులు జలాలైనా, వరద జలాలైనా సరే.. తెలంగాణాకు చెందాల్సిన నీటివాటాలో ఒక చుక్క నీరు కుడావదులుకునేది లేదని ముఖ్యమంత్రి అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 904 టీ-ఎంసీల నీటి వాటాను సాధించుకునేందుకు పట్టుబట్టాలన్నారు. అందుకు అవసరమైన ఆధారాలన్నీ వెంటనే సిద్ధం చేసి న్యాయ నిపుణులకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఢిల్లీలో కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ విచారణలో తెలంగాణ తుది వాదనలు వినిపించాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. స్వయంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ఈ విచారణలో పాల్గొంటారని ముఖ్యమంత్రి తెలిపారు.

## జీఎస్టీ సంస్కరణలతో ఔషధాల

# ధరలు తగ్గింపు

క్యాన్సర్ మందుల ధరలు తగ్గుదలతో ఊరట

కార్లు, బైకుల ధరలు కూడా తగ్గిస్తూ ప్రకటనలు

22 తరవాత సిమెంట్,నిర్మాణ సామాగ్రి ధరలు తగ్గుదల

**న్యూఢిల్లీ,సెప్టెంబరు13 :** తమ ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ సవరణలతో క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల మందుల ధరలు తగ్గుతాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కార్లు, బైక్‌లను తయారుచేసే అనేక కంపెనీలు ఇప్పటికే ధరలను తగ్గించాయని.. సెప్టెంబర్ 22 తర్వాత సిమెంట్ నిర్మాణ సామగ్రి కూడా చౌకగా మారతాయని ప్రధాని తెలిపారు. వివిధ హోటళ్లపై జీఎస్టీని 5 శాతం తగ్గించడం వల్ల పర్యాటకులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈవిధంగా దేశంలోని అనేక కుటుంబాలపై భారం తగ్గించామంటూ వ్యాఖ్యానించారు. 2025-26 మొదటి త్రైమాసికంలో భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధిని సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థికవ్యవస్థగా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశం చేసే ఎగుమతుల్లో వృద్ధిని సాధించగలిగామన్నారు. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించారని ప్రధాని మండిపడ్డారు. 2014కి ముందు టూత్‌పేస్ట్, సబ్బు, నూనె వంటి రోజువారీ నిత్యావసర వస్తువులకు కూడా 27 శాతం పన్ను విధించేవారు. నేడు వీటిపై కేవలం 5శాతం జీఎస్టీ మాత్రమే వర్తిస్తుంది. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించడం వల్ల సాధారణ కుటుంబాలకు ఆరోగ్య సంరక్షణ చాలా ఖరీదైనదిగా మారిందని అన్నారు. మన ఆర్థికవ్యవస్థ తయారీ రంగం వృద్ధి మన జాతీయ భద్రతకు చాలా ముఖ్యమైనదన్నారు. ప్రజల సాధికారత ద్వారానే భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంద న్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో.. ఉగ్రవాదాన్ని పెంచి, పోషిస్తున్న వారికి భారత సైన్యం ఎలా బుద్ధి చెప్పిందో ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రపంచం మొత్తం చూసిందని ప్రధాని మోదీ అన్నారు. మన సాయుధ దళాలు చూపిన తెగువకు దేశం మొత్తం గర్వపడిందన్నారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ




# దేశానికి మణిహారం మణిపూర్

-మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేస్తాం

-రూ.7 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

-మణిపూర్ అల్లర్ల బాధితులకు పరామర్శ

-శాంతియుతవాతవరణంతోనే అభివృద్ధి సాధ్యం

-రెండేళ్ల తరవాత మణిపూర్‌లో పర్యటించిన ప్రధాని మోడీ

-మోడీ రాకతో భారీగా భద్రతా ఏర్పాట్లు

**ఇంఫాల్,సెప్టెంబరు13 :** మణిపుర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని, మణిపుర్ దేశానికి ప్రకృతి ఇచ్చిన బహుమతి అని ప్రధాని మోడీ కొనియాడారు. మణిపుర్ ను వేగంగా ప్రగతి పథంలో పయనింపజేస్తాం అని మణిపుర్ కోసం రూ.7 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. మణిపుర్‌ను దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని, రైలు, రోడ్డు మార్గాల కోసం మణిపుర్ కు నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల హెలికాప్టర్ లో రావడం సాధ్యపడలేదని నరేంద్ర మోడీ తెలిపారు. రోడ్డు మార్గంలో



## బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై

# ఎందుకు మాట్లాడాలి

కెటిఆర్ విమర్శలపై మండిపడ్డ

పిసిసి చీఫ్‌మహేష్‌కుమార్ గౌడ్




## భారత్,చైనాలపై టారిఫ్‌లు

# విధించండి

జి-7 దేశాలపై ట్రంప్ ఒత్తిడి

ఉక్రెయిన్‌పై యుద్ధం

ఆపడానికేనంటూ వెల్లడి



## బంగాళాఖాతంలో కొనసాగుతున్న

# అల్పపీడనం

మోస్తరు వర్షాలు

కురిసే ఛాన్స్



## కుమ్రం భీమ్ జిల్లాలో

# విషాదం

కుంటలో పడి తల్లీ ముగ్గురు పిల్లల దుర్మరణం

# కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా సాధించాల్సిందే

ఈ సందర్భంగా ట్రిబ్యునల్ ఎదుట తెలంగాణా ప్రభుత్వం అనుసరించాల్సిన వైఖరిపై శనివారం ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమిక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రితో పాటు- ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సి.ఎస్.వైద్యనాథన్, కేంద్ర జలసంఘం -మాజీ ఛైర్మన్ కె.వోహ్రా, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ పాటిల్, ఇ.ఎన్.సి. అంజద్ హుస్సేన్, సీఎంవో సెక్రెటరీ మాణిక్ రాజ్, ఇరిగేషన్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇంతకాలం కృష్ణా నదీ జలాల్లో జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేసి, మనకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును దక్కించుకునేలా సమర్థవంతమైన వాదనలు వినిపించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి న్యాయ నిపుణులకు పలు సూచనలు చేశారు. అందుకు అవసరమైన సాక్ష్యాధారాలన్నీ ట్రిబ్యునల్ కు సమర్పించాలని కోరారు.

??ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులు, నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టులు, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్ ముందు ఉంచాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసిన జీవోలు, మెమోలు, డాక్యుమెంట్లన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, అప్పటి నుంచి ఇప్పటివరకు ఉన్న ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్కు అందించాలని చెప్పారు.

గత ప్రభుత్వం కృష్ణా జలాల్లో రావాల్సిన నీటి వాటాలను సాధించకపోగా ఏపీకీ 512 టీ-ఎంసీలు కట్టబెట్టి, 299 టీ-ఎంసీల వాటాకు ఒప్పుకొని తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 299 టీ-ఎంసీల వాటాకు ఒప్పుకున్న విషయాన్ని ఏపీ ఇప్పుడు ట్రిబ్యునల్ ముందుకు తెచ్చిందని న్యాయ నిపుణులు సీఎంకు వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోకపోవటంతో వ్యవహరించటంతో ఈ పరిస్థితి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. గడిచిన పదేండ్లలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటా సాధించటంలో దారుణంగా విఫలమైందన్నారు. కృష్ణాపై తలపెట్టిన పాలమూరు నుంచి డిండి వరకు ప్రాజెక్టులన్నింటినీ పెండింగ్లో పెట్టిందన్నారు. నీటి వాటాల విషయంలో తీరని ద్రోహం చేసిందన్నారు. దిగువ రాష్ట్రాల హక్కులతో పాటు- నదీ వాటాల పంపిణీ న్యాయ సూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి కృష్ణాలో 904 టీ-ఎంసీల నీటి వాటా రావాల్సి ఉందని, అందుకు అనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలని సీఎం స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉదాసీనంగా వ్యవహరించటంతో ఏపీ ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకు పోయిందని, ఆ విషయాన్ని ట్రిబ్యునల్ ముందుకు తీసుకురావాలని సీఎం చెప్పారు. శ్రీశైలం రిజర్వాయర్ నిండకముందే, పోతిరెడ్డిపాడు నుంచి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా రోజుకు పది టీ-ఎంసీల నీటిని ఏపీ మళ్లిస్తుందని, ఇతర బేసిన్లకు తరలించుకుపోతోందని అన్నారు. ఎక్కడపడితే అక్కడ కాల్వల సామర్థ్యం పెంచుకోవటంతో పాటు- పట్టిసీమ, పులిచింతల, చింతలపాడు వరకు ఏపీ అక్రమంగా నీటిని తరలిస్తున్న అంశాలన్నీ ఆధారాలతో సహా ట్రిబ్యునల్కు నివేదించాలని, అందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. కృష్ణా నీటిని ఏపీ అక్రమంగా మళ్లించటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్ తో పాటు- పులిచింతల వద్ద ఉన్న జల విద్యుత్తు ప్రాజెక్టులు మూత పడే ప్రమాదం ముంచుకు వచ్చిందన్నారు. తక్కువ ఖర్చుతో ఉత్పత్తయ్యే జల విద్యుత్తు ఉత్పత్తికి విఘాతం కలుగుతోందన్నారు. ఈ విషయాలన్నీ ట్రిబ్యునల్ ఎదుట వాదనలుగా వినిపించాలని సీఎం ఆదేశించారు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రం కావటంతో తెలంగాణకు రావాల్సిన హక్కులు, నీటి వాటాలను సాధించుకునేందుకు అన్ని అర్హతలున్నాయని సీఎం అన్నారు. సాగునీటి, తాగునీటి అవసరాలతో పాటు- మెట్ట ప్రాంతం, కరువు ప్రాంతమైన ఉమ్మడి మహబూబ్నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు కృష్ణా జలాలు తప్ప గత్యంతరం లేదనే విషయాన్ని ట్రిబ్యునల్ దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఇప్పటి వరకు తెలంగాణా ప్రాంతంలో తలపెట్టిన ప్రాజెక్టులు పూర్తి చేయక పోవడం వల్లనే కృష్ణా జలాశయాలను తెలంగాణా వినియోగించుకోలేకపోయిందని గుర్తు చేయాలన్నారు. తెలంగాణ తరపున వాదనలను వినిపించేందుకు ఇదే సరైన అవకాశమని సీఎం అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంతో పాటు- , కృష్ణా నదీ జలాల్లో రావాల్సిన వాటాల భవిష్యత్తును దిశానిర్దేశర చేసే వాదనలు కావటంతో ఈ అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లో జారవిడుచుకోవద్దని సీఎం న్యాయ నిపుణులకు సూచించారు.



## కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి ఔదార్యం

సంగారెడ్డి,సెప్టెంబరు13 : సామాజిక సేవా కార్యక్రమాల్లోనే కాదు.. ఉదారతలో సైతం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జయప్రకాశ్ రెడ్డి అలియాస్ జగ్గారెడ్డి ముందుంటారు. తాజాగా ఆయన మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతున్న అంధ బాలుడి కుటుంబానికి ఆయన అండగా నిలిచారు. కామారెడ్డి జిల్లా గాంధారి మండలం లోంకా తండాకు చెందిన వికాస్ నాయక్ మూడేళ్ల వయస్సులో అనారోగ్యం బారిన పడ్డాడు. దీంతో అతడు కంటి చూపును కోల్పోయాడు. అతడి తల్లిదండ్రులు ఎన్ని ఆస్పత్రులకు తిరిగినా..వికాస్కు చూపు మాత్రం రాలేదు. ప్రస్తుతం నిజామాబాద్లోని అంధుల పాఠశాలలో వికాస్ ఐదో తరగతి చదువుతున్నారు. ఇక అతడికి చూపు లేకున్నా వికాస్ నాయక్.. గాయకుడిగా రాణిస్తున్నాడు. అయితే వికాస్ నాయక్ తండ్రికి రెండు కిడ్నిలు పాడైపోయి.. మంచం పట్టాడు. వికాస్ కంటి చూపు కోసం.. అతడి తండ్రి చికిత్స కోసం ఆ కుటుంబం భారీగా అప్పు చేసింది. దీంతో అసలుతోపాటు వడ్డీ సైతం భారీగా పెరిగిపోయింది. అప్పు వడ్డీ కలిసి.. దాదాపు రూ. 6 లక్షలకుపైగా దాటింది. ఈ నేపథ్యంలో ఇటీవల వికాస్ కుటుంబ సభ్యులు.. జగ్గారెడ్డిని కలిసి కుటుంబ పరిస్థితిని వివరించి.. తమకు సహాయం చేయాలంటూ జగ్గారెడ్డికి అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో శనివారం సంగారెడ్డిలోని తన నివాసానికి వికాస్ కుటుంబాన్ని జగ్గారెడ్డి పిలుపించుకున్నారు. ఈ సందర్భంగా రూ. 7.50 లక్షల చెక్కను వికాస్ కుటుంబానికి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా అంధుడైన వికాస్ గానం చేసిన పాటలకు జగ్గారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. వికాస్కు స్మార్ట్ ఫోన్ను కొనుగోలు చేసి అందజేశారు. తాను ఇచ్చిన నగదుతో అప్పు తీర్చడమే కాకుండా.. యూట్యూబ్ చానల నిర్వహించుకునేందుకు మిగిలిన మొత్తాన్ని వినియోగించాలంటూ వికాశ్ కుటుంబ సభ్యులకు పీసీసీ వర్కిగ్ ఆ డబ్బుతో అప్పును పూర్తి తీర్చడమే కాకుండా యూట్యూబ్ ఛానల్ నిర్వహణకు మిగిలిన మొత్తాన్ని వెచ్చించాలని వికాస్కు సూచించారు. ఈ సందర్భంగా వికాస్ మాట్లాడుతూ.. బాగా చదువుకుని కలెక్టర్ అవడమే తన లక్ష్యమని వికాస్ నాయక్ ఈ సందర్భంగా జగ్గారెడ్డికి వివరించారు. అనంతరం స్వయంగా ఆయనే కారును ఏర్పాటు- చేసి వికాస్ నాయక్ కుటుంబాన్ని వారి స్వస్థలానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పంపించారు.

## జిఎస్టీ సంస్కరణలతో ఔషధాల ధరలు తగ్గింపు

ఆయుధాలే మన దేశాన్ని రక్షించడంలో ముఖ్య పాత్ర పోషించాయన్నారు. మణిపుర్లో జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి ఆ రాష్ట్రంలో నేడు పర్యటించనున్నారు. దీనికి ముందు మిజోరంలో పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ వర్చువల్గా శంకుస్థాపన చేశారు. బైరాబి-సైరాంగ్ రైల్వేలైన్ను ప్రారంభించారు. అనంతరం ఆయన మిజోరం నుంచి చురాచంద్పూర్ చేరుకుంటారు.

# దేశానికి మణిహారం మణిపూర్

మణిపుర్ కు వచ్చానని అన్నారు. చాలాకాం తరవాత మణిపుర్ లో మోడీ పర్యటించారు. మణిపుర్ లో అల్లర్ల బాధితులను పరామర్శించారు. ఇంఫాల్, చురాచంద్ పుర్ లో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మణిపుర్ లో అల్లర్ల బాధిత కుటుంబాల చిన్నారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మణిపుర్ బహిరంగ సభలో మాట్లాడారు. రోడ్డు మార్గంలో వచ్చేటప్పుడు తనకు తమరు పలికిన స్వాగతం మర్చిపోలేనని, మువ్వెన్నల జెండాలు చేతబట్టి తనకు ఘనంగా స్వాగతం పలికారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రూ. 8 వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మణిపుర్ లో రైల్ కనెక్టివిటీ- భారీగా పెంచుతున్నామని మోడి పేర్కొన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతుందని చెప్పారు. ప్రస్తుతం మణిపుర్ చేపడుతున్న ప్రాజెక్టులతో మౌలిక సదుపాయాలు, వైద్యసేవలు మెరుగవుతాయని, ఈశాన్య రాష్ట్రాల్లోదశాబ్దాలుగా అనేక వివాదాలు, ఉద్యమాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొంటోందని, శాంతి స్థాపన ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. శాంతి స్థాపన ద్వారా తమ భావితరాల భవిష్యత్తు బావుంటుదని, మణిపుర్ ప్రజల వెంట భారత ప్రభుత్వం ఉందని మోడి స్పష్టం చేశారు. జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్పుర్ జిల్లాకు చేరుకున్నారు. అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా.. రెండేళ్ల తర్వాత మోదీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. శరణార్థి శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఓ చిన్నారి కానుకగా ఇచ్చింది. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని వారికి హామీ ఇచ్చారు. తర్వాత స్థానికంగా ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. 'మణిపుర్ ప్రకృతి ప్రసాదించిన కానుక. ఈ రాష్ట్ర ప్రజలకు తలవంచి నమస్కరిస్తున్నాను. ఇది సాహసవంతులు పుట్టిన నేల. మణిపుర్ లో కొండలు చాలా అందంగా ఉన్నాయి. పేరులో ఉన్న మణికి అర్థం.. ఈశాన్య రత్నమని. ఈ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువస్తాం. ఇలాంటి అందమైన ప్రాంతంలో హింస చెలరేగింది. కొత్త ఉషస్సు ప్రారంభం కానుంది. ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారు. శాంతి చర్చలు మొదలయ్యాయి. నేను మీతో ఉన్నాను. కేంద్రం మీ వెంటే ఉంటు-ందని హామీ ఇస్తున్నాను. ఈ రాష్ట్రం శాంతికి చిహ్నంగా మారాలని కోరుకుంటున్నాను అని మోదీ అన్నారు. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా సభకు వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

మెయిటీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న ప్రతిపాదనపై వచ్చిన వ్యతిరేకత 2023లో మణిపుర్ను హింసాత్మకంగా మార్చిన సంగతి తెలిసిందే. వారికి రిజర్వేషన్లు ఇవ్వొద్దని ఆదివాసీ తెగలు డిమాండ్ చేశాయి. మెయిటీ-లకు రిజర్వేషన్లు దక్కితే వారు తమ అటవీ ప్రాంతాల్లో ఆవాసాలు ఏర్పాటు-చేసుకోవడంతో పాటు- తమకు రావాల్సిన ఉద్యోగాల్లో వాటా తగ్గిపోతుందని వారు ఆందోళన చెందారు. ఆ నిరసనలకు చురాచంద్పుర్ కేంద్రమైంది. రాష్ట్రంలోని పలు అటవీ ప్రాంతాలను రిజర్వ్ ప్రాంతాలుగా ప్రకటించడంతో కొండలపై నివాసమున్నవారు ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీసం పునరావాసం కల్పించ కుండా తమను తరలించడంపై నిరసన వ్యక్తంచేశారు. దీనికితోడు రిజర్వేషన్ల అంశం తెర పైకి రావడంతో నిరసనలు ఘర్షణ రూపం దాల్చాయి. ఆ క్రమంలో అమానవీయ ఘటనలు చోటుచేసుకున్నాయి. మణిపుర్లో చెలరేగిన అల్లర్లలో 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా కొన్ని వేల మంది నిరాశ్రయు లయ్యారు. పలువురి ఆస్తులు ధ్వంసమయ్యాయి. ఈ హింసపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న బీరెన్సింగ్ ఈ ఏడాది తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత శనివారం వెళ్లారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపుర్ ప్రభుత్వం కట్టు-దిట్టమైన భద్రతా ఏర్పాట్లు- చేసింది. మిజోరం, మణిపుర్, అస్సాం, పశ్చిమ బెంగాల్, బిహార్లలో మోదీ పర్యటన సాగనుంది.

## భారత్,చైనాలపై టారిఫ్లు
# విధించండి

జి 7 దేశాలు అంగీకరించినట్లు- తెలుస్తుంది. ఉక్రెయిన్లో శాంతి పునరుద్ధరణ చేయాలని, అందుకోసం రష్యాపై ఒత్తిడి తేవడమే సరైన మార్గం అని అందులో భాగంగా రష్యా చమురును కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై భారీ టారిఫ్లు విధించాలని అమెరికా ప్రతిపాదించింది. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్లో జి 7 దేశాలు సమావేశమయ్యాయి. ఈ భేటీలో సుంకాల విధింపుపై చర్చ సాగింది. ఈ సందర్భంగా అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్ మాట్లాడుతూ ... ఇప్పటికే భారత దిగుమతులపై అమెరికా భారీ సుంకాలు విధించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ క్లిష్ట సమయంలో నిర్ణయాత్మక చర్య తీసుకోవడానికి జీ 7 దేశాలు ముందుకురావాలని కోరారు. అందుకు జి 7 దేశాలు స్పందిస్తూ ... యుద్ధం ముగింపునకు కట్టు-బడి ఉన్నామని ప్రకటించాయి. రష్యాపై ఒత్తిడి తేవడానికి ఇంతకుముందు ఐరోపా సమాఖ్య (ఈయూ) దేశాల ముందు కూడా ట్రంప్ ఇలాంటి ప్రతిపాదనలే చేశారు. అయితే, ఈ విషయంలో ఈయూ దేశాల్లో భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. దీంతో అది సాధ్యపడలేదు. ఇవే ప్రతిపాదనలను ఆయన మళ్లీ జి 7 దేశాల ముందుపెట్టడం గమనార్హం. ఇప్పుడు కూడా టారిఫ్ల విధింపుపై ఐరోపా సమాఖ్య దేశాల నుంచి భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. ఫలితంగా అది ఇంకా సాధ్యపడలేదు.

ఉక్రెయిన్లో శాంతి నెలకొల్పేందుకు రష్యా (షశ)పై ఒత్తిడి తేవడమే సరైన మార్గమని అమెరికా భావిస్తోంది. అందులో భాగంగా ఆ దేశం నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలను లక్ష్యంగా చేసుకోవాలని చూస్తోంది. ఈక్రమంలో ఈయూ, జీ7 దేశాలు భారత్, చైనా లపై టారిఫ్లు విధించాలని ట్రంప్ పాలకవర్గం ప్రతిపాదనలు చేసింది. ఇందుకు జీ7 సభ్య దేశాలు కూడా సానుకూలంగా స్పందించినట్లు- తెలుస్తోంది. ఇప్పటికే.. భారత దిగుమతులపై అమెరికా భారీ సుంకాలు విధించిన విషయాన్ని అక్కడ ప్రస్తావించారు. ఈసందర్భంగా యుద్ధం ముగింపునకు కట్టుబడి ఉన్నామంటూ జీ7 సభ్యదేశాలు అమెరికాకు హామీ ఇచ్చాయి. దీంతో భారత్, చైనాలపై సుంకాల విధింపునకు ఆయా దేశాలు కూడా సిద్ధమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. కాగా.. రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు ఇంతకుముందు ఐరోపా సమాఖ్య దేశాల ముందు కూడా ట్రంప్ ఇలాంటి ప్రతిపాదనలే చేశారు. అయితే, ఈవిషయంలో ఈయూ దేశాల్లో భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. దీంతో అది సాధ్యపడలేదు. ఇవే ప్రతిపాదనలను ఆయన మళ్లీ జీ7 దేశాల ముందుపెట్టడం గమనార్హం.

## సుపరిపాలన వేళ వైషమ్యాల
# కుట్రలు

చట్ట ప్రకారం తిప్పికొడదామని పార్టీ శ్రేణులకు డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ పిలుపు నిచ్చారు. శనివారం అమరావతిలోని పార్టీ కార్యాలయంలో జనసేన శ్రేణులను ఉద్దేశించి డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల ముసుగులోనో.. యూట్యూబ్ ఛానెళ్ల పేరుతోనో.. మరో మార్గంలోనో కులాలు మధ్య, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా కుయుక్తులతో సమాజంలో అశాంతి, అభద్రత కలిగించే వ్యక్తుల నైజాన్ని గత పదేళ్లుగా చూస్తున్నామని ఆయన వివరించారు. వారి ఉచ్చులో పడి, ఆవేశాలకు లోనై, ఘర్షణ వాతావరణానికి తావీయ వద్దంటూ పార్టీ శ్రేణులకు ఆయన హితవు పలికారు. అలాంటి ఆవేశాలు ప్రదర్శిస్తే కుట్రదారులు ఆశించిన ప్రయోజనాలు నెరవేరుతాయన్నారు. ఆ క్రమంలో ఇటీ-వల మచిలీపట్నంలో చోటు-చేసుకున్న ఘటనను ఈ సందర్భంగా ఆయన ఉదాహరణగా వివరించారు. ఒక యూట్యూబ్ ఛానెల్లో వ్యక్తి అభ్యంతరకర భాష ఉపయోగించి మాట్లాడారని చెప్పారు. అతను ఆ విధంగా మాట్లాడేలా సిద్ధం చేసి.. ప్రచారం చేయడం వెనక ఉన్న కుత్సిత ఆలోచనను మనం పసిగట్టాల్సి ఉందని పార్టీ శ్రేణులకు డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. ఈ అంశంపై చట్ట ప్రకారం కేసులు పెట్టి ముందుకు వెళ్ళాల్సి ఉందని సూచించారు. అంతేకానీ.. తొందరపడి మరో మార్గంలో వెళ్ళి ఘర్షణ పడటం ద్వారా సమస్య జటిలం అవుతుందని అభిప్రాయ పడ్డారు. కులాలు, మతాల మధ్య విభేదాలు తీసుకు వచ్చే విధంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఫిర్యాదు చేయాల్సి ఉందంటూ పార్టీ శ్రేణులకు ఆయన స్పష్టం చేశారు. ఈ దిశగా ముందుకు వెళ్ళాలని జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలతోపాటు- కూమిటీ-లోని నేతలను సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. సోషల్ మీడియా, యూట్యూబ్ చానెల్స్ రూపంలోనో, విశ్లేషకుల ముసుగులోనో రెచ్చగొట్టే వారినీ, అభ్యంతరకర రీతిలో మాట్లాడే వారినీ భారత న్యాయ సంహిత ప్రకారం చట్టం ముందు నిలపాలని పేర్కొన్నారు. వీరి వెనక ఉండి.. వ్యవస్థీకృతంగా రెచ్చగొట్టి కుట్రలు చేసే వారిపైనా ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయించాలని పార్టీ కేడర్కు ఆయన సూచించారు. అయితే మచిలీపట్నం వివాదంపై అంతర్గత విచారణ జరపాలంటూ ఇప్పటికే పార్టీలోని నేతలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చానని వెల్లడించారు. ఈ ఘటనలో పాలు పంచుకున్న వారికి నోటీ-సులు ఇచ్చి వివరణ తీసుకోవాలని కూడా ఇచ్చానని వివరించారు. కుట్రలు చేసే వారి కుత్సిత నైజం కలిగిన పార్టీ, ఆ పార్టీ నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ రాజకీయ పార్టీలు సోషల్ మీడియా ముసుగులో అనుసరిస్తున్న వైఖరిపై జనసేన పార్టీ కేడర్కు ఈ సందర్భంగా డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ అప్రమత్తం చేశారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై
# ఎందుకు మాట్లాడాలి

హైదరాబాద్,సెప్టెంబర్13: ఓట్ చోరీ గురించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధారాలతో నిరూపించారని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. దేశవ్యాప్తంగా దీనిపై ఉద్యమిస్తున్న వేళ రాహుల్కు మద్దతు పెరిగిందని అన్నారు. మోడీ ఈ విషయంలో అడ్డంగా దొరికారని అన్నారు. ఓ జాతీయ అంశంపై పోరాటం చేస్తుంటే..బిఆర్ఎస్ ఎమ్మెల్యేల గురించి రాహుల్ ఎందుకు మాట్లాడాని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం సిబిఐకి అప్పజెప్పినా కేంద్రంలో ఎందుకు కదలిక లేదని అన్నారు. ఫార్ములా- ఈ కార్ రేసు కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు జైలు ఖాయం అని అన్నారు. ఢిల్లీలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరీష్ రావు, కెటిఆర్, నరేంద్ర మోడిని కలిశారని తెలియజేశారు. వాళ్లు బిజెపిలో చేరినట్లు- తాము కూడా నోటీసులు పంపిస్తామని, సిఎంగా రేవంత్ రెడ్డిని అందరూ కలుస్తారని మహేష్ పేర్కొన్నారు. ఫిరాయింపులపై రాహుల్ స్పందించాలని కెటిఆర్ అంటున్నారని చెప్పారు. రాహుల్ పై మాట్లాడే అర్హత కెటిఆర్ కు ఉందా? అని ప్రశ్నించారు. కాళేశ్వరంపై సిబిఐ విచారణ తప్పించుకోవడానికే.. ఉపరాష్ట్రపతి ఎన్నికకు బిఆర్ఎస్ దూరంగా ఉందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

: పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరాల్లో అల్పపీడనం కొనసాగుతోందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది 48 గంటల్లో దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర, దక్షిణ ఛత్తీస్గఢ్ మీదుగా పశ్చిమ వాయవ్య దిశగా కదిలే అవకాశం ఉందని వెల్లడించారు. దీనికి అనుబంధంగా ఛత్తీస్గఢ్, విదర్భ మీదుగా దక్షిణ మహారాష్ట్ర వరకు ద్రోణి కొనసాగుతోందన్నారు. వీటి ప్రభావంతో రాష్ట్రంలో ఆదివారం అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని తెలిపారు. లోతట్టు-ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద నిలబడరాదని సూచించారు. ఆదివారం శ్రీకాకుళం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు

# కృష్ణా జలాల వాటాలో రాజీలేదు

**రాష్ట్రానికి రావాల్సిన 71శాతం రాబడతాం**

**ట్రైబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపిస్తాం**

**న్యాయనిపుణులతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్**

హైదరాబాద్,సెప్టెంబర్13 కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలకు కట్టుబడి ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా చాలా నష్టపోయామని, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. న్యాయంగా రావాల్సిన నీటివాటాను సాధిస్తామని తెలిపారు. ఈ నెల 23 నుంచి కృష్ణా ట్రైబ్యునల్ విచారణ దృష్ట్యా.. నీటిపారుదల రంగ నిపుణులు, న్యాయ నిపుణులతో మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి సమిక్ష నిర్వహించారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్తో పాటు-, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 811 టీ-ఎంసీల కృష్ణా జలాల్లో రాష్ట్రానికి 71శాతం డిమాండ్ చేస్తున్నామన్నారు. ట్రైబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపిస్తామని చెప్పారు. తాగు, సాగునీటితో సహా పరిశ్రమలకు నీటి వినియోగానికి చర్యలు తీసుకుంటామన్నారు. -ట్రైబ్యునల్ విచారణ సమయంలో సీఎం రేవంత్రెడ్డి దిల్లీకి వచ్చి సమీక్షిస్తారని తెలిపారు. తెలంగాణలో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు 65 శాతం మేర నీటి కేటాయింపులు ఉండాల్సిందేనని అన్నారు. పెరుగుతున్న అవసరాలకు తగ్గట్లుగా నీటి కేటాయింపులు ఉండాలని అందుకు అనుగుణంగా తాజా సమాచారాన్ని -ట్రైబ్యునల్ కు సమర్పించామన్న ఉత్తమ్... ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ అవకాశాన్ని జారవిడుచుకోబోమని పునరుద్ఘాటించారు. జూన్, జూలై మాసాల్లో 80 టీ-ఎంసీల నీటిని అందుబాటు-లో ఉంచడంతో పాటు- ఆపరేషన్ ప్రోటోకాల్ అనుసరించి నీటిని వినియోగించుకునే స్వేచ్ఛ తెలంగాణకు ఉండేలా -ట్రైబ్యునల్ ముందు ఉంచుతామని తెలిపారు. ఏపీ అక్రమంగా వినియోగిస్తున్న 291 టీ-ఎంసీల నీటి ఉదంతం వెలుగులోకి వచ్చినందున... ఆ నీటిని పునర్విభజన చేయాల్సిందేనని మంత్రి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ అడ్డుపడుతోందని... రాష్ట్ర హక్కులను కూడా -ట్రైబ్యునల్ ఎదుట జరిగే వాదనల్లో వినిపిస్తామని చెప్పారు. ప్రతిపాదిత ప్రాజెక్టుల అంశాలతో కూడిన ప్రత్యేక జీఓను విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని తెలిపారు. ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడం వల్లే కృష్ణా జలాలను తెలంగాణ వినియోగించుకోలేక పోయిందని భారత రాష్ట్ర సమితి నేతలపై ఉత్తమ్ మండిపడ్డారు. గత పాలకుల ఉదాసీనత కారణంగా ఏపీ అక్రమంగా నీటిని తరలించుకుపోయి ప్రయోజనం పొందిందని విమర్శించారు.

## కుమ్రం భీమ్ జిల్లాలో విషాదం

### కుంటలో పడి తల్లీ ముగ్గురు పిల్లల దుర్మరణం

కొమురంభీం,సెప్టెంబర్13: వాంకిడి మండలం డాబా గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామంలోని ఓ నీటిగుంతలో పడి తల్లి, ముగ్గురు చిన్నారులు మృతిచెందారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతిచెందిన వారిని మోర్లే బుజ్జి బాయి (35), మోర్లే గన్ను(12), వాడే మహేశ్వరీ(9), అదే శశిక(9)గా గుర్తించారు. సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకుకొని, పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. మోర్లే బుజ్జి బాయి అనే మహిళ పొలం వద్ద పనిచేస్తున్న సమయంలో నీటి కోసం ముగ్గురు పిల్లలు కుంటలో దిగారు. కుంటలో లోతు ఎక్కువగా ఉండటంతో.. చిన్నారులు నీటిలో మునిగిపోయారు. అది గమనించిన మహిళ చిన్నారులను రక్షించేందుకు నీటిగుంతలోకి దిగింది. గుంతలో నీరు, బురద ఎక్కువగా ఉండటంతో నలుగురు నీటిగుంతలోనే చిక్కుకుని మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు- పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# తెలంగాణ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం.

**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 13/అక్షరం న్యూస్ :-**

అత్యంత ఉత్సవ పూరిత వాతావరణంలో కేసముద్రం మండల కేంద్రంలో ప్రారంభమైన ఐఎఫ్ టి యు రాష్ట్ర శిక్షణ తరగతులు దేశ సంపద సృష్టికర్తలైన కార్మిక కర్షక వర్గాల హక్కులను రద్దు పరిచే ప్రక్రియలో భాగమే నాలుగు లేబర్ కోడ్స్ మూడు వ్యవసాయ సాగు నల్లచట్టాలు అని ఐ ఎఫ్ టి యు జాతీయ ఉపాధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలోని స్థానిక హరిహర ఫంక్షన్ హాల్లో సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ అధ్యక్షతన ప్రారంభమైన ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను వెంకటేశ్వర ప్రారంభించారు.క్లాసుల ప్రారంభానికి ముందు సంస్థ సుత్తి కొడవలి జెండాను రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ ఎగురవేయగా సుదీర్ఘకాలం విప్లవ కార్మికుల ఉద్యమ నిర్మాణానికి కృషి చేసి ఇటీవల అమరత్వం పొందిన ఐ హేచ్ టు యు జాతీయ నాయకులు కామ్రేడ్ రాజ్ సింగ్ మహబూబాబాద్ జిల్లా కోశాధికారి లక్ష్మయ్య తదితరులకు నివాళులర్పిస్తూ సంతాప తీర్మానాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ ప్రవేశపెట్టారు.ప్రతినిధులు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక ఫాసిస్టు విధానాలను ప్రతిఘటించే ఉద్యమాలు ముందుకు వస్తున్న నేపథ్యంలో ఆ ఉద్యమాలను అణిచివేయడానికి,బాధిత ప్రజా సమూహాల ప్రజాస్వామిక హక్కులను ప్రధానంగా జీవించే హక్కును హరించే కుట్రలో భాగమే మూడు నూతన నేర చట్టాలు కేంద్ర ప్రభుత్వం ముందుకు తెచ్చిందన్నారు.దేశంలో 50 కోట్లమంది కార్మిక వర్గంలో కేవలం ఆరు లేదా ఏడు శాతంగా ఉన్న సంఘటిత కార్మికులకు మాత్రమే వర్తించే కొద్దిపాటి చట్టాలను సైతం రద్దు పరచి నాలుగు లేబర్ కోర్స్ తేవడం ద్వారా కార్మికుల సంక్షేమం,ఉపాధి,ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడిందని వారికి ఉన్న చట్టబద్ధ హక్కులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.అన్నం పెట్టే రైతు, వ్యవసాయ కార్మికుల,రైతు కూలీల ఉపాధి భద్రత తో పాటు రైతులకు భూమిపై హక్కు లేకుండా చేసే మోడీ ప్రభుత్వం చట్టాలను చేసి అమలు చేయడానికి ప్రయత్నాలను ముమ్మరం చేసిందని పేర్కొన్నారు.

అంతర్జాతీయంగా సామ్రాజ్యవాద దేశాలు తమ దేశాల్లో ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లను అధిగమించడానికి స్థానిక యుద్ధాల కు ఎగదోచేసే చర్యల కు పూనుకొంటుంది. వాణిజ్య యుద్ధాలకు తెరలేపే ప్రపంచ దేశాలు, ప్రజలు మరిన్ని ఇక్కట్లకు గురిచేసే చర్యలకు పూనుకుంటుంది. రానున్న కాలంలో కార్మిక వర్గం మరింత గడ్డు కాలాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని వారి సంక్షేమం హక్కులు మరింత సంక్షేమానికి గురవుతాయని ఈ పరిస్థితి నివారించుకోవడానికి కార్మిక వర్గం ఉంటూ అత్యంతఈ శిక్షణ తరగతులలో ఐఎఫ్టియు ఇండియా ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాస్, ఏఐకేఎంఎస్ సహాయ కార్యదర్శి గౌని ఐలయ్య సందేశం ఇచ్చారు.ఈ శిక్షణ తరగతులకు






ముఖ్య ఆహ్వానితులుగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య నందగిరి వెంకటేశ్వర్లు హాజరుకాగా ఈ సమావేశంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు హెచ్ లింగ్యా,ఎస్ శ్రీధర్, ఏపూరి వీరభద్రం,కోటేష్ తదితరులు ఉన్నారు.చైతన్యపూరితంగా కేంద్ర రాష్ట్ర పాలకుల విధానాలను ప్రతిఘటించే వైపుగా అడుగులు చేయడానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# నేడు ఎల్లారెడ్డిలో మెగా రక్తదాన శిబిరం




**కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/ సెప్టెంబర్13/అక్షరం న్యూస్:**

తలసేమియావ్యాధితో బాధపడుతున్న చిన్నారులకోసం నే డుఎల్లారెడ్డి పట్టణకేంద్రంలో మెగారక్తదాన శిబిరం నిర్వహి స్తున్నట్లుఎల్లారెడ్డి ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు మా జీజడ్పిటిసి షేక్ గయాజుద్దీన్ తెలిపారుఈసందర్భంగా ఆ యన మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవక్త స.అ.స జన్మదిన మైన మిలాద్ ఉన్ నబినీ పురస్కరించుకొని మానవతా వి లువలను కాపాడుతూ ప్రజల ప్రాణాలను రక్షించే లక్ష్యంతో నేటి ఉదయం 11గంటల నుండి ఎల్లారెడ్డి మైనారిటీ ఫంక్షన్ హాల్ లోమెగారక్తదానశిబిరం నిర్వహించబడుతుందని ఆ యన తెలిపారు ఎల్లారెడ్డి వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో ఐవి ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు కామారెడ్డి జిల్లా ర క్తదాతల సమూహ అధ్యక్షుడు మొహమ్మద్ జమీల్ అహ్మద్ ల సహకారంతో ఈ రక్తదానశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామ ని తెలిపారు రక్తదానానికి యువత పెద్దసంఖ్యలోముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు రక్తదానంచేయాలనుకు న్నవారుఈక్రింది మొబైల్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు 9440288473 9989861432 9440563755 9951800737 9441071251

# దమ్ము ధైర్యం ఉంటే ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి "మళ్లీ గెలవండి"

### -పార్టీ కిరాయింపు ఎమ్మెల్యేల దిష్టిబొమ్మ దగ్ధం
### -పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల రవిగౌడ్



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ సెప్టెంబర్ 13 (అక్షరం న్యూస్):**

బిఆర్ఎస్ పార్టీ పై పదిమంది ఎమ్మెల్యేలు గెలిచి కాంగ్రెసులో చేరడంపై బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంచర రవి గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ సిరిసిల్ల పాత బస్టాండ్ సమీపంలోని నేతన్న విగ్రహం వద్ద దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ దమ్ము ధైర్యం ఉంటే పదిమంది ఎమ్మెల్యేలు ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి మళ్లీ పోటీ చేయాలని డిమాండ్ చేశారు. మేము కాంగ్రెస్ పార్టీలో చేరలేదని బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని అనడం సిగ్గుచేటని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన రోజే ప్రజలు మిమ్మల్ని తిరస్కరించారని అన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ లోనే ఉన్నామని అనడం తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు మిమ్మల్ని క్షమించరని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్కే అఫ్రోజ్, బూత్ కురి శివరాజ్, కోడం వెంకటేశం, ముద్దం అనిల్ గౌడ్, అందే సుదర్శన్, హరీష్, శ్రీనివాసరావు జగన్, నరేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీలో స్పాట్ అడ్మిషన్లు సద్వినియోగం చేసుకోండి : ప్రిన్సిపాల్ అశోక్



**మద్నూర్ /సెప్టెంబర్ 13 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

మద్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు ఉన్నాయని కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ కుమార్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఇంటర్ పాసైనా వారు డిగ్రీ లో అడ్మిషన్ తీసుకునే వారికి స్పాట్ అడ్మిషన్ ఈ నెల సెప్టెంబర్ 15, 16 తేదీలలో నేరుగా ఆయా సంబంధిత సబ్జెక్టులలో అడ్మిషన్లు పొంది ఉన్నత విద్యా అర్జించాలని కోరారు. మద్నూర్ కెంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అనుభవం కలిగిన లెక్చరర్ల బృందం సభ్యుల ద్వారా నాణ్యమైన విద్యా పొందాలని కోరారు. డిగ్రీ కళాశాలలో ఈ క్రింది గ్రూప్ 1) ఎంపీసి, 2) బి.జడ్సీ, 3)బి. ఏ, 4) బి. కామ్. గ్రూప్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అడ్మిషన్లు పొందే వారు నేరుగా మద్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళశాలకు వచ్చి అడ్మిషన్లు తీసుకోవాలని కోరారు. అడ్మిషన్ల కొరకు ఇంటర్ పాస్ మెమో, బోనఫాయిడ్, టి. సి, ఆధార్ కార్డు, క్యాస్ట్, ఇనాకం, పత్రాలు తీస్కొని వచ్చి అడ్మిషన్లు పొందాలని కోరారు.

# కనకదుర్గ కాళిమాత సభ్యురాలి పై దాడి

**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 13 అక్షరం ప్రతినిధి**

మియాపూర్ కనకదుర్గ కాళిమాత ఆలయ కమిటీ సభ్యురాలు రేకమ్మ తెలియ చేసిన సమాచారం ప్రకారం ఆలయనిర్మాణ సమయం నుండి ఆలయం లోపల పరిసర ప్రాంతంలో పూజసామాగ్రి షాప్ తాను నిర్వహించడం జరుగుతుందని, గత కొంత కాలంగా ఆలయంలో జరుగుతున్న అవకతవకాల పై హుండీ ఆదాయం విషయంలో జరిగిన అవకతవకాల పై ఈమధ్య కాలంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మియాపూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసి కోర్టు ద్వారా ఇంజెంక్షన్ ఆదేశాలు పొందడం జరిగిందని. అయినప్పటికీ కోర్టు ఆదేశాలను దిక్కరిస్తూ నిన్న సందీప్ మహారాజ్ అనే వ్యక్తి ఆయన అనుచరులతో ఆలయానికి సంబందించిన అకౌంట్ కు సంబందించిన బ్యానర్లను చింపడం తో పాటు సందీప్ మహారాజ్ అతని అనుచరులు కటిక సాయి, శివరాజ్ ముదిరాజ్ లు మహిళ అనికూడా చూడకుండా అసభ్య పదజాలం తో నన్ను తిడుతూ దాడిచేయడంతో మియాపూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగిందని రేకమ్మ తెలియజేసారు. .



# మొఘ గ్రామ అభివృద్ధి కి నిధులు మంజూరు పట్ల హర్షం



**మద్నూర్ /కామారెడ్డి మద్నూర్ న్యూస్ ఆఫ్సర్ తేది 13-09-2025**

మద్నూర్ మండలం మొఘ గ్రామ అభివృద్ధి కి ఎమ్మెల్యే కాంతారావు నిధులు మంజూరు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.నిధులు మంజూరు కావడం తో గ్రామస్తులు కలిసి కట్టుగా మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ఎమ్మెల్యే కాంతారావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభి షేకం నిర్వహించడం జరిగింది. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ మాట్లాడుతూ మొఘ గ్రామానికి 35 లక్షలు సిసి రోడ్డు నిర్మాణం కొరకు 10 లక్షలు మురికి కాలువ నిర్మాణం కొరకు, గత రోజులలో భారీ వర్షాలకు మొఘ గ్రామం నుండి బైపాస్ మద్నూర్ కు వెళ్లే మార్గంలో వర్ష ప్రభావానికి ఒక బ్రిడ్జి ఒక కల్వటు నిర్మాణం కొరకు 30 లక్షల నిధులు మంజూరు చేయడం తో మొఘ గ్రామ రైతన్నలకు అటు మద్నూర్ గ్రామ శివారు రైతన్నలకు ఈ మార్గం గుండా వ్యవసాయ పనులకు రహదారి మార్గ సౌకర్యం కలుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామాలకు మహర్దశా ఏర్పడటం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే కాంతారావు ప్రత్యక దృష్టితో గ్రామాల అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేసి గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వాడి గ్రామ రహదారి బ్రిడ్జికు 50 లక్షల నిధులు మంజూరు

**మద్నూర్ /సెప్టెంబర్ 13 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

డోంగ్లీ మండలం లింబూర్ గ్రామ పంచాయతీ ఆమ్లెట్ గ్రామం వాడికి రహదారి కి బ్రిడ్జి నిర్మాణం కొరకు ఎమ్మెల్యే కాంతారావు 50 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల మండల వాసులు వాడి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఆదివారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లింబూర్ గ్రామంలో ఎమ్మెల్యే కాంతారావు చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు యునుస్ పటేల్ మాట్లాడుతూ గత 70 ఏళ్ళ రాజకీయాలలో వాడి గ్రామానికి దారి లేక గ్రామస్థుల జీవన విధానం అస్తవ్యస్తంగా గడపడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వాలు మారిన వాడి గ్రామస్థుల యొక్క ప్రధానమైన రహదారి సమస్యలు ఎవరు కూడా సరి చేయలేకపోవడం జరిగిందని తెలిపారు. ప్రతి సంవత్సరం వర్షాల మూలంగా వాడి గ్రామస్థులు ఇంటి నుండి బయటకు వచ్చే పరిస్థితులు లేవని తెలిపారు. లింబూర్ నుండి వాడికి వెళ్లే మార్గంలో ఒక కాలువ ఉండటం తో వర్షాలు వరద నీరు నిండు కుండలాగా ప్రవహించడం తో ప్రజలు లింబూర్ కు రాలేక పోయేవారాని తెలిపారు. ఎమ్మెల్యే కాంతారావు ప్రత్యక దృష్టితో వాడి గ్రామ ప్రజల యొక్క చిరు కాల స్వప్నన్ని 50 లక్షల నిధులు మంజూరు చేసి వాడి రహదారి మార్గాన్ని సులభతరం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణం తో వాడి గ్రామస్థుల యొక్క ప్రధానమైన సమస్యలు తిరడం జరుగుతుందని తెలిపారు. వాడి రహదారి బ్రిడ్జికి 50 లక్షలు మంజూరు కావడం తో వాడి గ్రామ ప్రజలతో పాటు ఉమ్మడి మండలాల ప్రజలు ఎమ్మెల్యే కాంతారావు యొక్క కృషి స్వభావానికి హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లొ డోంగ్లీ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# యూరియా కొరతలో భాగంగా రైతులకు పోలీస్ లు చొరవ చూపే విధానం అభినందనీయం.

### పోలీసులకు ధన్యవాదాలు కత్తెర శాల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 13/అక్షరం న్యూస్ :-**

తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం సృష్టించిన యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతులు కొద్ది మొత్తంలో వచ్చిన యూరియా పంపిణీలో సహకరిస్తున్న మహబూబాబాద్ కేసముద్రం పోలీస్ వారికీ ధన్యవాదాలు తెలిపారు.కేసముద్రం విలేజ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కత్తెరసాల శ్రీనివాస్.ఈ సందర్భంగా ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ కొంతమంది బిఆర్ఎస్ కార్యకర్తలు కావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బధనం చేయడానికి పూనుకొని రైతులకు లేనిపోని అబద్ధాలు చెబుతూ రాష్ట్ర ప్రభుత్వం వల్లనే యూరియా కొరత ఏర్పడిందని బదనం చేస్తున్నారు కావున రైతులందరూ ఎవరు ఈ యూరియా కొరతకు కారణం అనేది పూర్తిగా తెలుసుకోగలరు రాష్ట్రానికి సరిపడా యూరియా ఇవ్వడం లేదని కాంగ్రెస్ పార్టీ ఎంపీలు పార్లమెంటు ముందు ధర్నా చేసిన ఒక్కరు రాష్ట్రానికి సపోర్ట్ చేయరు కానీ ప్రభుత్వాన్ని బదనం చేయడానికి మాత్రం కంకణం కట్టుకున్నారు రాష్ట్రంలో బిజెపి ఎంపీలు సగం మంది ఉన్నారు వారు ఎందుకు నోరు మెదపడం లేదు ఎవరు అడగరు తెలంగాణ రాష్ట్ర ప్రజల ఓట్లతో గెలిచి కేంద్ర ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉండి రాష్ట్రం గురించి రాష్ట్ర రైతుల గురించి అడగకపోవడం శోచనీయం రాష్ట్రం నుంచి కేంద్ర అన్నా చెప్పాలి కదా బిజెపి ఎంపీలు ప్రజా ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండు సంవత్సరాలు అవుతుంది ప్రవేశపెట్టిన పథకాలు ఒక్కొక్కటిగా అమలవుతుంటే ఓర్వలేని కొందరు ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న పలక రమేష్



**భద్రాద్రి కొత్తగూడెం/చర్ల సెప్టెంబర్ 13/ అక్షరం న్యూస్/ు-**

ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఎదురు చూసి మోస పోకుమా అంటూ పలక రమేష్ ఎవరి కోసమో ఎదురు చూడకుండా తన వంతు సాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్నట్లుగా గత కొద్ది రోజులుగా నిత్యం రద్దీగా ఉండే పాత చర్ల గాంధీ బొమ్మ సెంటర్ నందు ప్రతినిత్యం వందల సంఖ్యలో ఇసుక లారీలు తిరగడం వల్ల రోడ్లన్నీ ధ్వంసమై ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అయినా కానీ అటు అధికారులు గానీ రాజకీయ నాయకులు గానీ పట్టించుకున్న నాథుడే కరువయ్యారు. ప్రజల ఇబ్బందులను గుర్తించిన పలక రమేష్ తన సొంత ఖర్చులతో గుంతలను పూడ్చి మానవత్వాన్ని చాటుకున్నారు. పలక రమేష్ చేసిన మంచి పనికి పలువురు ఈ అభినందనలు తెలియజేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి పాత చర్ల నుంచి గుంపెనగుడెం వరకు ఏర్పడిన గుంతలను పూర్చి ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా కాపాడాలని పలక రమేష్ అధికారులను కోరుతున్నారు.

# విధుల్లో చేరిన గ్రామ పాలనా అధికారులు

కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్13/ అక్షరంన్యూస్:ఎల్లారెడ్డిమండలానికి 24 మంది నూతన జీపీవో (గ్రామ పాలనా అధి కారులు)లు విధుల్లో చేరారని డిప్యూటీ త హసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు ఆయన మా ట్లాడుతూ క్లస్టర్ల వారీగా జంగమాయిపల్లికి యాటకారి సాయిలు,రుద్రారం కు బంగారిబస్వయ్య మత్తమాలకు హన్మాండ్లు బ్రా హ్మణపల్లికి తాటిరాజుమాచాపూర్ కు గారె బోయిన అచ్యుతదేవునిపల్లి మల్లయ్యపల్లి కి హన్మాండ్లు రేపల్లెవాడ దావల్మల్కపల్లి స బ్దల్పూర్ కు సత్తయ్య వెంకటాపూర్ ఆగ్రహా రం మీసన్పల్లికి మంద ప్రవీణ్ భిక్నూర్ శి వ్వాపూర్ కు సంతోష్ కుమార్ తిమ్మాపూర్ కు కుమార్ గండిమాసానిపేటకు బాశెట్టి సు ధీర్ కుమార్ జాన్కంపల్లి ఖుర్దుకు గుంటి సాయిరాం అడ్విలింగాల్ కు గోప్కివార్ రా ములు హాజీపూర్ కు నదుల ప్రవీణ్ లక్ష్మా పూర్ కొట్టాల్ కు కావేటి దేవరాజ్ తిమ్మారె డ్డికి షేక్ ఇస్మాయిల్ అన్నాసాగర్ దావల్ మల్కాపల్లి కి సావిత్రి,వెంకటాపూర్ వెల్లుట్ల పేటకు వల్లూరి గంగారాం వెల్లుట్ల1కు గొల్ల భాస్కర్ లింగారెడ్డిపేట కు కొంపల్లి రమేశ్ సోమార్పేట్ మౌలాన్ కేడ కుహక్కుల రాజు, ఎల్లారెడ్డి-3కి దాసరి రాజనర్సు ఎల్లారెడ్డి-2 కుకె.హన్మాండ్లు ఎల్లారెడ్డి-1కు సుంకరి శ్రీని వాస్ జీపీవోలుగా వ్యవ హరిస్తారని డిప్యూ టీ తహసీల్దార్ కర్ణం శ్రీనివాస్ పేర్కొన్నారు
సోమవారం నుంచి విధులు నిర్వహిస్తారని తెలిపారు

# మిరాయ్ విజయంతో మనోజ్ ఆనందం

## తల్లి ఆశీర్వాదం తీసుకుని సెలబ్రేషన్స్



తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో రూపొందిన చిత్రం 'మిరాయ్' సినిమా విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సక్సెస్‌ను కుటుంబం, స్నేహితులతో కలిసి మనోజ్ పండగ చేసుకున్నారు. తన తల్లి పాదాలకు నమస్కారం చేసి ఎమోషనల్ అయ్యారు. ఈ విజయం చూసి ఆమె భావోద్వేగానికి గురయ్యారని.. అందరికంటే గర్వంగా ఫీలయ్యారని మనోజ్ వీడియో షేర్ చేశారు. తనను ఆదరించిన అభిమానులకు ధన్యవాదాలు చెప్పారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో కనిపించిన ఈ చిత్రబృందం సక్సెస్ మీట్ నిర్వహించింది. అందులో మనోజ్ మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యారు. తనను నమ్మిన దర్శక నిర్మాతలకు రుణపడి ఉంటానన్నారు. ఈరోజు ఎంతో ఆనందంగా ఉంది. 12 ఏళ్ల తర్వాత సక్సెస్‌తో నా ఫోన్ మోగుతూనే ఉంది. అభినందనలు వస్తున్నప్పటికీ నాకు ఇదంతా కలలా ఉంది. ఈ కథలో నన్ను భాగం చేసినందుకు కార్తిక్‌కు జన్మంతా రుణపడి ఉంటాను. ఇంతకుముందు నేను ఎక్కడికి వెళ్లినా 'అన్నా సినిమా ఎప్పుడు తీస్తావు. కమ్‌బ్యాక్ ఎప్పుడు?' అని అందరూ అడిగేవారు. త్వరలోనే వస్తాను అని చెప్పేవాడిని. వాళ్లతో బయటకు ధైర్యంగా మాట్లాడినా.. లోపల తెలియని భయం ఉండేది. చాలా సినిమాలు చివరి నిమిషంలో క్యాన్సిల్ అయ్యాయి. అలాంటి టైమ్‌లో కార్తిక్ నన్ను నమ్మడం నా అదృష్టం. మీరు నన్ను మాత్రమే నిలబెట్టలేదు.. నాతో పాటు నా కుటుంబాన్ని కూడా నిలబెట్టారని దర్శకుడు కార్తిక్‌కు మంచు మనోజ్ థాంక్స్ చెప్పారు. నిర్మాత కూడా ఎంతో ధైర్యంగా దీన్ని పూర్తిచేశారు. 'మనోజ్‌తో సినిమా వద్దు' అని ఆయనకు ఎంతోమంది చెప్పి ఉంటారు. అవేవీ వినకుండా విశ్వప్రసాద్ దీన్ని నిర్మించారు. 'మిరాయ్' వీఎఫ్ఎక్స్ టీమ్ తెలుగు సినిమా గర్వపడేలా చేసింది. ముఖ్యంగా ఒక విషయం చెప్పాలి. ప్రతి ఇంట్లో నుంచి మనోజ్ గెలవాలి అని కోరుకున్న వారందరికీ పేరుపేరునా పాదాభివందనం. నామీద నమ్మకం పెట్టుకున్నందుకు అందరికీ ధన్యవాదాలు. ఇకపై వరుస సినిమాలు చేస్తూ మీ అందరినీ అలరిస్తాను అని మనోజ్ తెలిపారు. ఇక మిరాయ్‌లో మహావీర్ లామా పాత్రలో మనోజ్ అందరినీ ఆకట్టుకుంటున్నారు.

# మిరాయ్ తొలిరోజు 27 కోట్లు వసూలు

## చిత్ర విజయంతో...హీరో తేజ సజ్జా ఆనందం




యంగ్ హీరో తేజ సజ్జా , మంచు మనోజ్ కీలక పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'మిరాయ్'. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా వాటిని అందుకోవడంలో విజయం సాధించింది. తాజాగా నిర్మాణసంస్థ అధికారికంగా దీని వసూళ్లను వెల్లడించింది.తొలిరోజు ప్రపంచవ్యాప్తంగా రూ.27.20 కోట్లు- వసూలుచేసినట్లు- తెలిపింది. దీనిపై హీరో తేజ సజ్జా స్పందిస్తూ.. 'మీ ప్రేమకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఇదే చరిత్ర, ఇదే భవిష్యత్తు, ఇదే మిరాయ్' అని ఆనందం వ్యక్తంచేశారు. దేశవ్యాప్తంగానే కాకుండా ఓవర్సీస్‌లోనూ 'మిరాయ్'కు మంచి స్పందన లభిస్తోంది. మొదటిరోజు విదేశాల్లో రూ.7లక్షల డాలర్లు వసూలుచేసినట్లు- నిర్మాణ సంస్థ పేర్కొంది. దీని వీఎఫ్ఎక్స్ వర్క్‌పై నెట్టింట ప్రశంసలు వస్తున్నాయి. ప్రముఖులు కూడా దీనిపై పోస్ట్ పెడుతున్నారు. దీనిపై నిర్మాత విశ్వప్రసాద్ ఆనందం వ్యక్తంచేశారు. ఎంతో అద్భుతంగా దీన్ని తీర్చిదిద్దారని.. ఫ్రేమ్ టూ ఫ్రేమ్ చెక్ చేసినా బ్లర్ లేకుండా స్పష్టంగా కనిపిస్తున్నాయని సోషల్ మీడియా వేదికగా వీఎఫ్ఎక్స్ టీమ్‌ను ప్రశంసించారు.




'హను-మాన్'తో భారీ విజయాన్ని అందుకున్న తేజ ఆ చిత్రం తర్వాత ఎన్ని ఆఫర్లు వచ్చినప్పటికీ 'మిరాయ్' కోసం వాటన్నిటినీ వదులుకున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో వచ్చిన ఈ ఫాంటసీ అడ్వెంచర్‌లో ఈ హీరో సూపర్ యోధాగా కనిపించి మెప్పిస్తున్నారు. మహావీర్ లామా పాత్రలో మంచు మనోజ్ కూడా ఆకట్టుకుంటున్నారు. ఒక మామూలు కుర్రాడు తన ధర్మాన్ని తెలుసుకొని, ఒక పెద్ద ఆపదని ఆపడానికి ఎంత దూరం వెళ్తాడు? తన తల్లి ఆశయం కోసం ఏం చేశాడు? ఇతిహాసాల్లో ఉన్న సమాధానం కోసం అతడు చేసే ప్రయాణం ఏంటి అనే కథాంశంతో మిరాయ్ రూపొందింది.

# రెండోపెళ్లికి సిద్ధంగా ఉన్న నటి ఎస్తేర్



ఇప్పటి వరకు ఒకే పెళ్లితో జీవితం గడిపేయాల్సిన సమాజపు ఆలోచన మారిపోయింది. విడాకులు తీసుకున్న, జీవిత భాగస్వామి లేకపోయినా, కొత్త జీవితం కోసం మరోసారి పెళ్లి చేసుకోవడమే ఇప్పుడు సాధారణంగా మారింది. సామాన్యులే కాదు, సినీ ప్రపంచంలోనూ ఈ ట్రెండ్ స్పష్టంగా కనిపిస్తోంది. సింగర్ సునీత నుంచి అక్కినేని నాగచైతన్య వరకు చాలామంది రెండో పెళ్లి చేసుకున్న ఉదాహరణలు ఉన్నాయి. అలాంటిది తాజాగా ఈ జాబితాలో చేరబోతున్నారంటూ వార్తల్లో నిలుస్తున్నారు హీరోయిన్ ఎస్తేర్ నొరోన్హా. కర్ణాటకలోని ఉడిపి కి చెందిన ఎస్తేర్, ముంబైలో చదువుకున్నారు. బాలనటిగా కొంకణి సినిమాల్లో నటించి, ఆ తర్వాత 2012లో బారొమాస్ అనే హిందీ సినిమా ద్వారా హీరోయిన్‌గా అడుగుపెట్టారు. తెలుగులో పూరి జగన్నాథ్ సోదరుడు సాయిరామ్ శంకర్ హీరోగా నటించిన వేయి అబద్ధాలు సినిమాతో ఎంట్రీ- ఇచ్చి, భీమవరం బుల్లోడు, గరం, జయ జానకి నాయక, ఐరావతం, 69 సంస్కార్ కాలనీ, చెంగురే బంగారు రాజా, డెవిల్, -టెనెంట్, థలా వంటి సినిమాల్లో నటిస్తూ తనకంటూ గుర్తింపు సంపాదించుకుంది. సినిమాల విషయం పక్కన పెడితే.. వ్యక్తిగత జీవిత విషయంలో మాత్రం తరచూ వార్తల్లో నిలిచింది. కారణం సింగర్ నోయెల్.. అతని ప్రేమించి పెళ్లి చేసుకున్న ఆమె, ఏడాదిలోనే మనస్పర్థలతో విడాకులు తీసుకున్నారు. అయితే ఈ మధ్యకాలంలో ఎస్తేర్ రెండో పెళ్లి చేసుకోబోతు న్నారంటూ గాసిప్స్ వినిపించాయి. తాజాగా వాటిని నిజం చేస్తూనే ఓ బిగ్ అనౌన్స్‌మెంట్ ఇచ్చేలా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. జీవితంలో మరో అందమైన సంవత్సరం.. అవకాశాలు, అద్భుతాలను ఇచ్చినందుకు దేవుడికి కృతజ్ఞతలు. పుట్టినరోజు సందర్భంగా మీ ప్రేమ, ఆశీర్వాదాలకు ధన్యవాదాలు. త్వరలోనే మీతో ఓ స్పెషల్ అనౌన్స్‌మెంట్ పంచుకుంటాను. వేచి ఉండండి' అని రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌తో ఎస్తేర్ నిజంగానే రెండో పెళ్లి చేసుకోబోతుందా అనే వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి.

# రెండో బేబీ కోసం ప్లాన్ చేస్తున్నాం

## రామ్‌చరణ్- ఉపాసన దంపతులు వెల్లడి



టాలీవుడ్‌లో రామ్‌చరణ్-ఉపాసన దంపతులు ఎప్పుడూ అందరి దృష్టిని ఆకర్షిస్తూనే ఉంటారు. మొదట్లో ఉపాసన పై విమర్శలు వచ్చినప్పటికీ, ఇప్పుడు ఆమెపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈ ఏడాది వీరిద్దరూ మెగా అభిమానులకు శుభవార్త అందించారు. పెళ్ళైన 11 ఏళ్ల తర్వాత ఉపాసన తల్లిగా మారారు. వీరికి పాప పుట్టగా, ఆ చిన్నారికి క్లీంకారా అని పేరు పెట్టారు. పాప పుట్టిన తర్వాత మెగా కుటుంబంలో ఆనందం అంబరాన్ని తాకింది. అయితే ఇప్పటి వరకు ఆ చిన్నారిని ప్రపంచానికి చూపించలేదు. అందుకే అభిమానులు కూడా ఆమెను చూడడానికి ఆతృతగా ఎదురు చూస్తున్నారు. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఉపాసన మాట్లాడుతూ.. రెండో సంతానం పై స్పందించారు.. మొదటి బిడ్డ విషయంలో ఆలస్యం చేశాం. నేను పదేళ్ల తర్వాత తల్లిని అయ్యాను. ఆ సమయంలో విమర్శలు, ఒత్తిడి ఎదురైనా పట్టించుకోలేదు. కానీ రెండో బిడ్డ విషయంలో అలాంటి తప్పు చేయదలచుకోవడం లేదు. సెకండ్ చైల్డ్ కోసం నేను సిద్ధంగా ఉన్నాను అని చెప్పింది. అంతే కాదు రామ్‌చరణ్-ఉపాసన దంపతులు కుటుంబ విషయాలతో పాటు- వ్యాపార రంగంలో కూడా ముందుకు సాగుతున్నారు. నిర్మాతగా ఇప్పటికే విజయాలు అందుకున్న రామ్‌చరణ్, ఇప్పుడు థియేటర్ బిజినెస్లోకి అడుగు పెట్టాలని నిర్ణయించుకున్నారు. హైదరాబాద్‌లో లగ్జరీ మల్టీప్లెక్స్‌ను నిర్మించే ప్రాజెక్ట్‌కు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మల్టీప్లెక్స్ నిర్వహణ బాధ్యతలను ఉపాసన తీసుకోబోతున్నట్లు- తెలుస్తోంది. అపోలో గ్రూప్స్‌తో కలిసి పలు విజయవంతమైన వ్యాపారాలు నడిపిన అనుభవం ఉన్నందున, ఈ ప్రాజెక్టు కూడా ఆమె చేతుల్లో విజయవంతమవుతుందని భావిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి కూడా ఈ నిర్ణయానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు- సమాచారం. మొత్తానికి మెగా అభిమానులకు ఇది నిజంగా గుడ్ న్యూస్.

# హోమ్‌బౌండ్ హీరో మంచి నటుడు

## హీరోయిన్ జాన్వీ కపూర్ కితాబు

జాన్వీకపూర్, ఇషాన్ ఖట్టర్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'హోమ్‌బౌండ్' విడుదలకు ముందే ఎన్నో ఘనతలు సొంతం చేసుకుందీ చిత్రం. తాజాగా దీని గురించి జాన్వీకపూర్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇషాన్ ఖట్టర్‌పై ప్రశంసలు కురిపించారు. ఇది గొప్ప కథ. అందుకే ఈ చిత్రం నా కెరీర్‌కు ఉపయోగ పడుతుందా.. లేదా అని ఆలోచించకుండానే అంగీకరించాను. 'హోమ్‌బౌండ్' చిత్రీకరిస్తున్నప్పుడు ప్రతి సన్నివేశంపైనా ప్రత్యేక దృష్టి పెట్టారు. దీన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించినప్పుడు వచ్చిన ఆదరణ చూశాక ఆశ్చర్యపోయాం. ఇది ప్రేక్షకులపై ఎంత ప్రభావం చూపిందో మాకు అర్థమైంది. అన్నిటికంటే ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఈ సినిమా చేసినందుకు ప్రేక్షకులు నన్ను ట్రోల్ చేస్తారేమో అనే భావన నాకెప్పుడూ రాలేదని జాన్వీకపూర్ అన్నారు. ఇక కేన్స్‌లో ఈ చిత్రానికి లభించిన స్పందన గురించి జాన్వీ మాట్లాడుతూ చిత్రబృందంలోని ప్రతిఒక్కరూ అంతర్జాతీయ గుర్తింపునకు అర్హులని అన్నారు. ఇందులో ప్రధానపాత్రలో నటించిన ఇషాన్ దేశంలోని ప్రతిభావంతులైన నటులలో ఒకడు. కానీ, అతడికి భారతీయ సినిమాలో ఇప్పటి వరకూ సరైన గుర్తింపు రాలేదు. కేన్స్ వేదికపై ఇషాన్‌ను చూడడం, ప్రపంచం అతడి నటనను ప్రశంసించడం చూసి నేనెంతో ఆనందించా. కష్టపడి పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని అర్థమైందని చెప్పారు. ఇద్దరు స్నేహితుల మధ్య అనుబంధం నేపథ్యంలో రూపొందిన చిత్రం 'హోమ్‌బౌండ్'. ప్రముఖ దర్శకుడు నీరజ్ ఘైవాన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో జాన్వీ కపూర్, ఇషాన్ ఖట్టర్, విశాల్ జెత్వా కీలక పాత్రలు పోషించారు. కేన్స్‌లో ప్రదర్శితమై విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఈ సినిమా ఇటీ-వల 'ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్'(ఐఎఫ్ఎఫ్ఎం)లో ఉత్తమ చిత్రంతో పాటు ఉత్తమ దర్శకుడిగా నీరజ్ ఘైవాన్ పురస్కారాన్ని సొంతం చేసుకున్నారు.



# తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించండి

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరావు**

**భద్రాద్రి కొత్తగూడెం/చర్ల సెప్టెంబర్ 13/ అక్షరం న్యూస్/**
స్థానిక సిపిఐ కార్యాలయం నందు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరు వెంకటేశ్వరరావు తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 77 వ తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను ఈ నెల 11 నుంచి 17 వరకు వాడవాడలా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని ఆయన అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు తొత్తులుగా ఉన్న పటేల్ పట్వారి జమీందారులను తరిమికొట్టిన కమ్యూనిస్టు గెరిల్లాలకు జోహార్లు మీ స్ఫూర్తిని నేటి యువతరానికి అందిస్తాం అన్నారు. 1948 సెప్టెంబర్ 17 న కమ్యూనిస్టుల సాయుధ పోరాటం ఫలితంగా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం జరిగిందన్నారు. భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ పోరాటాన్ని హిందూ ముస్లిం ఘర్షణలుగా చూపే మతోన్మాద కుట్రలను తిప్పి కోడదంమన్నారు. పటేల్ చీకటి ఒప్పందం ఫలితమే నిజాం రాజుకు గవర్నర్ పదవి తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగా నే నిజాం నిరంకుశ పాలన రద్దయింది తప్ప పటేల్ సైనిక చర్యల వల్ల కాదు అన్నారు. సాయుధ పోరాటంలో 4,000 మంది యువకిశోరాలు చనిపోయినారని 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి పెట్టిన చరిత్ర సిపిఐ పార్టీ దన్నారు. అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని అప్పుడే వారికి ఘనమైన నివాళి అర్పించిన వాళ్ళం అవుతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ సిపిఐ మండల కార్యదర్శి నూప పోతయ్య సీనియర్ నాయకులు నూక తిరుపతిరావు పాల్వంచ రామారావు సహాయ కార్యదర్శులు కోటి ముత్యాలరావు చల్లా లక్ష్మీనారాయణ పాలెం సత్యనారాయణ కోడి రెక్కల రాజారావు కొవ్వాసి దేవయ్య భీమయ్య మడకం నందయ్య మురళి గుండె సమ్మయ్య నూప రాము డబ్బా శంకర్ గుండి శ్రీను మడకం కమలేష్ మడకం సోమయ్య చుక్కయ్య పోశయ్య దేవి మంగమ్మ నరసమ్మ అనసూర్య జోడి రామయ్య దీపక్ మహేష్ ముత్తయ్య తోట శ్రీను. తదితరులు పాల్గొన్నారు.



# నిరసన కార్యక్రమాలు పాల్గొని విజయవంతం చేయండి



## -సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతం శంకరయ్య

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 13 అక్షరం న్యూస్:**
రిటైర్డ్ కార్మికులకు మినిమం పెన్షన్ 15000 లకు పెంచి మూడు సంవత్సరాలకు ఒకసారి రివైజ్ చేయాలని ఈనెల 15వ తేదీన కలకత్తాలో జరిగే మహా ధర్నా సందర్భంగా కాలనీలలో పట్టణాలలో చేపట్టే నిరసన కార్యక్రమంలో రిటైర్డ్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అద్యక్షులు గౌతం శంకరయ్య తెలిపారు. శనివారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కార్మికులకు 15వేల రూపాయల పెన్షన్ వచ్చేటట్లు చేయాలని మెడికల కార్డు రూ 25 లక్షలు పెంచాలని ,వైట్ రేషన్ కార్డులు మంజూరు చేయాలని,ఇందిరమ్మ ఇండ్లకు అవకాశం కల్పించాలని ఆల్ ఇండియా కోల్ మైన్స్ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో 15 సెప్టెంబర్ 2025 రోజున కలకత్తా లో మహా ధర్నా చేపట్టిన సందర్భంగా సింగరేణిలోని అన్ని కాలనీలలో మరియు పట్టణాల్లో కూడా నిరసన తెలుపడానికి నిర్ణయించడం జరిగింది కావున ప్రతి రిటైర్డ్ కార్మికుడు కూడా నిరసనలో పాల్గొని విజయవంతం చేయగలరని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ ఉపాధ్యక్షు వేగలం మల్లయ్య, ప్రధాన కార్యదర్శి సిహెచ్ జవహర్, పట్నం సత్యనారాయణ,పాముల శేషగిరి,కలిపాక సత్తయ్య,తోట మండయ్య, జగదీశ్,రంగిశెట్టి వెంకన్న,శ్రీనివాస్ రెడ్డి,పిండి సదానందం,వెంకటేశ్వర్లు, చిట్టవేన రాజేశం, ఐలయ్య,కొండ సమ్మయ్య,మహేందర్, సంజీవరెడ్డి, సలీం,సంపత్,తాటి శంకరయ్య,మోర్ దేవయ్య,తీగల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శించిన మంత్రి దుద్దిళ్ళ



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 13 అక్షరం న్యూస్:**
మండలంలోని మోట్లపల్లి మాజీ సర్పంచ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుల మనోహర్ రావు మామ రాపోలు లక్ష్మణ్ రావు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రామిక శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శుక్రవారం రాత్రి హన్మకొండలో పరామర్శించారు హన్మకొండకు వెళ్లిన మంత్రి శ్రీధర్ బాబు మనోహర్ రావు తో పాటు లక్ష్మణ్ రావు సతీమణి సరోజన, కుమారుడు సతీష్ ,కోడలు శ్వేత లను పరామర్శించి, లక్ష్మణ్ రావు చిత్రపటానికి పుష్పాలు అర్పించి నివాళి అర్పించారు.

# ఉత్తమ సేవకే మంచి గుర్తింపు..

## - అవార్డు గ్రహీతకు మాజీ ఎమ్మెల్యే సన్మానం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 13 అక్షరం న్యూస్:**
విద్యార్థులకు మంచి విద్యాబోధన అందిస్తూ వారిని ఉత్తములుగా తీర్చిదిద్దడంలో సేవలు అందించే వారికే మంచి గుర్తింపు లభిస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై అవార్డు అందుకున్న మంథనికి చెందిన గీట్ల భరత్‌రెడ్డిని శనివారం మంథనిలోని ఆయన నివాసంలో కలిసి శాలువా పూలమాలలతో సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం మంథనికే గర్వకారణమన్నారు. అంకితభావంతో పని చేస్తూ విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలని ఆయన ఆకాంక్షించారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో వైభవంగా వైష్ణవానం శ్రీ కృష్ణ జయంతి వేడుకలు




**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 13 అక్షరం న్యూస్**
పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో వైష్ణవానం శ్రీకృష్ణ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి, శ్రీ కృష్ణుని పూజించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రీ ప్రైమరీ, ప్రైమరీ చిన్నారులు కృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారి అందమైన అలంకరణ, సాంస్కృతిక ప్రదర్శనలు సందర్శకుల్ని ఆకట్టుకున్నాయి. వేడుకలలో భాగంగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం ఉత్సాహపూర్వకంగా సందడిగా సాగింది. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడి బాలలీలలను ప్రతిబింబిస్తూ వినోదాన్ని పంచారు విద్యార్థుల నృత్య ప్రదర్శనలు చూపరులను అబ్బురపరిచాయి కార్యక్రమానికి హాజరైన గాయత్రి విద్యాసంస్థల కరెస్పాండెంట్ అల్లెంకి రజనీ దేవి మాట్లాడుతూ శ్రీకృష్ణుడి బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. సత్యం, ధర్మం, ప్రేమ, భక్తి వంటి విలువలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని ఆమె అన్నారు. పండుగలు మన సంస్కృతిని, సంప్రదాయాలను పిల్లలకు పరిచయం చేస్తాయని, వాటి ద్వారా మానవతా విలువలు పెంపొందుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు

# ప్రథమ చికిత్స జ్ఞానం ప్రతి ఇంటికి కావాల్సిన ఔషధం

## - లయన్స్ డా. శరణ్య యాదవ్




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 13 అక్షరం న్యూస్:**
ప్రథమ చికిత్స జ్ఞానం ప్రతి ఇంటికి కావాల్సిన అవసరమని లైన్స్ క్లబ్ డైరెక్టర్, ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య యాదవ్ అన్నారు. శనివారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో ప్రథమ చికిత్స దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు, మహిళలకు ప్రాథమిక ప్రథమ చికిత్స పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తస్రావం, కాలిన గాయాలు, ఎముకలు విరిగిన సందర్భాల్లో తక్షణం తీసుకోవలసిన చర్యలు, సీపీఆర్ పద్ధతి, మరియు అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవల వినియోగంపై వివరించారు.ప్రథమ చికిత్స ప్రతి ఒక్కరికి తెలిసి ఉండటం అత్యవసరం. అది కొన్ని సమయాల్లో పెద్ద ప్రమాదాన్ని నివారించగలదు అలాగే విద్యార్థులు చిన్న వయస్సులోనే ఫస్ట్ ఎయిడ్ నేర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడతారనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలని వాసులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# సమావేశం మాట్లాడుతున్న సరోజన..

## విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 13 అక్షరం న్యూస్:**
మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్ లో శనివారం వసతిగృహ విద్యార్థి తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఏఎన్ఎం సరోజన హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి మరియు పరిసరాల పరిశుభ్రత గురించి తెలియచేసారు. వసతి గృహ సంక్షేమాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు ఈ సంవత్సరం లో ప్రభుత్వం నుండి పంపిణీ చేసిన నోట్ బుక్స్, కార్పెట్, బెడ్ షీట్, స్కూల్ బ్యాగ్, స్కూల్ షూస్, స్పోర్ట్స్ షూస్, చెప్పులు, అందచేయడం జరిగిందన్నారు. 9, 10వ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్ మరియు విద్యార్థుల కు ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నామని తెలియచేయడం జరిగింది. విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు అందరు విద్యార్థులను వారికి ఇచ్చిన మెటీరియల్స్ గురించి మరియు వసతి గృహం లో అందిస్తున్న మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. సమావేశం అనంతరం తల్లిదండ్రులు విద్యార్థులు వసతి పొందుతున్న గదులను, పరిసరాలను, బాత్రూమ్స్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. తల్లిదండ్రులు అందరూ విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సరోజన, వసతిగృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు..

# డిపార్ట్మెంటల్ స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఏరియా ఇంజనీర్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 13 అక్షరం న్యూస్:**
రామగుండం –3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులకు కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా రీజినల్, కంపెనీ, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి ఏరియా పేరు నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, శర్వాన్ , పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివైపిఎం వి.సునీల్ ప్రసాద్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, తోపాటు ఇతర క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 13**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచి ఎదిగి అసెంబ్లీ స్పీకర్ గా చేసి అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి అందరిచేత మన్ననలు పొందిన వ్యక్తి, మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోని ఆయురారోగ్యాలతో ఉండాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు.

# రామగుండం రైల్వేస్టేషన్లో పలు ఎక్స్ప్రెస్ రైలు ఆపాలని కాంగ్రెస్ నాయకుల వినతి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం రైల్వే స్టేషన్లో శనివారం సౌత్ సెంట్రల్ రైల్వే ప్రధాన నిర్వాహక అధికారి సంజయ్ కుమార్ వాత్సవ్ సందర్శించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ విభాగీయ రైల్వే మేనేజర్ గోపాలకృష్ణన్తో పాటు ఆయనకు ఘన స్వాగతం పలుకుతూ శాలువాతో సత్కరించారు. అనంతరం రామగుండం రైల్వే స్టేషన్లో పలు రైళ్లు ఆగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు ప్రతినిధి బృందం మెమోరాండం సమర్పించింది. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు అనుమాస శ్రీనివాస్ (డ్రక్క సభ్యుడు), గణేష్, అంజి, దండుగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# లిచట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి తెలిస్తే .... మనకెందుకులే అనుకోకుండా వెంటనే సమాచారం అందించండి

## గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్

### లిరాం నగర్, సీతానగర్, మల్లికార్జున్ నగర్, కృష్ణ, లెనిన్ నగర్ లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ పి. కరుణాకర్ ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్ పర్యవేక్షణ లో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో శనివారం లిరాం నగర్, సీతానగర్, మల్లికార్జున్ నగర్, కృష్ణ, లెనిన్ నగర్, 2%ూ% మోరి, ఆర్ సి ఓ ఏ క్లబ్ ప్రాంతలలో 80 మంది సిబ్బంది తో 08 టీమ్ లి లను ఏర్పాటు చేసి మధ్యాహ్నం సమయంలో ఏకకాలంలో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించారు. ఈ ప్రాంతం లలో ఇండ్లలో సోదాలు చేసి అనుమానాస్పద వ్యక్తుల చెక్ చేయడం జరిగింది. సరిగ్గా పత్రాలు లేని వాహనాలు సీజ్ చేసి జరిమానాను విధించడం అదేవిదంగా ఎలాంటి ధ్రువపత్రాలు లేని వాహనాలు సిజ్ చేశారు.అనంతరం అక్కడి స్థానికులతో ఏసీపీ , సీఐ మాట్లాడి ఆ ఆ ప్రాంతం లో ఉన్న సమస్యల గురించి తెలుసుకొని అనంతరం సమావేశాన్ని ఏర్పాటు చేసి గోదావరిఖని ఏసీపీ పలు సూచనలు, హెచ్చరికలు చేశారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... ఇతర రాష్టాల, ప్రాంతాల నుండి వచ్చి కూలి పని చేసేవారు ఎక్కువ మంది మీమీ ప్రాంతం లో నివాసం ఉంటున్నారు. కిరాయికి ఇండ్లు ఇచ్చే వారు వారి పూర్తి వివరాలు, ఎక్కడ నుండి వచ్చారు, గతం లో ఎక్కడ ఉన్నారు, వారి కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్ వివరాలు తెలుసుకోవాలి అన్నారు.?? కొంతమంది మద్యం, గంజాయి వంటికి అలవాటు పడి, మీ ప్రాంతం యువత ను చెడు అలవాట్లకు బానిసలుగా మార్చే అవకాశం కలదు.??గతంలో ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి అక్రమ రవాణా చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని, వారితో పాటు గంజాయి అమ్మే వారిపై మరియు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. యువత, ప్రజలు మీమీ చుట్టుపక్కల గాని మీ కాలనీ లో కానీ ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.?? మీమీ కుటుంబం లో ఉన్న పిల్లల పై తల్లితండ్రులు, పెద్దలు దృష్టి సారించాలని వారి యొక్క ప్రవర్తన, స్నేహాలు, కదలికలు వారు ఫోన్ లలో చెడు వీడియోలు చూస్తున్నారా, ఏమైనా ఆన్లైన్ గేమ్స్ ఆడుతున్నారా గమనించాలని, వారి అలవాట్లపై దృష్టి సారించాలని సూచించారు.?? ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్, రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటించాలి. తమ తమ వాహనాలకు అన్ని ధ్రువీకరణ పత్రాలను ఉంచుకోవాలి. ముఖ్యంగా యువత రేషన్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్ చేయడం, లైసెన్స్ లేక లేకుండా డ్రైవింగ్ చేయడం మైనర్ డ్రైవింగ్ చేయడం చేస్తు ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది. కావున తల్లిదండ్రులు తమ పిల్లలకు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదు. వారి వలన ప్రమాదం జరిగి ఎవరికైనా ఇబ్బంది కలిగితే బైక్ యజమానులపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుంది.??తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.?? చట్ట వ్యతిరేకమైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. యువత బాధ్యతాయుతంగా వివరిస్తూ మనకెందుకులే అనుకోకుండా సమాజ భద్రత లో తమవంతు బాధ్యతగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు.??సోషల్ మీడియాలో వస్తున్న అనేక వెబ్సైట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారని, సైబర్ నేరాలు ఎక్కువ అవుతుండడంతో రామగుండం సైబర్ క్రైమ్స్ పోలీసులు సైబర్ నేరాలపై, గంజాయి, డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తున్నాం అని ఏసీపీ అన్నారు.??కాలనీవాసులందరూ కలిసి తమ తమ ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాలు నియంత్రణకు పోలీస్ వారికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లు ఇంద్రసేన రెడ్డి, రవీందర్ లు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, ఎస్సై రమేష్, భూమేష్, అనూష, టీజీఎస్పి ఎస్ ఐ లు నవీన్, రాజేష్,వన్ టౌన్ పోలీస్ సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు.







# ఆర్ జి 1లో సింగరేణి చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ పర్యటన





**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇ.డి) కోల్ మూవ్ మెంట్ బొగ్గు రవాణా మరియు చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ వెంకన్న జాదవ్ శనివారం పవర్ హౌజ్ కాలనీ శ్రీ దుర్గ మాత దేవాలయం ఓల్డ్ 18 మె.వా పవర్ హౌస్ వద్ద ఈ మధ్యనే ప్రారంభించిన పార్క్ వద్ద కొబ్బరి మొక్కలు నాటారు. అనంతరం జిడికే.5 ఓపెన్ కాస్ట్ కూడా సందర్శించారు. ఈ సందర్భముగా వారికి జియం లలిత్ కుమార్, క్వాలిటి డిపార్ట్మెంట్ అధికారులు శాలువ కప్పి స్వాగతం పలికారుఈ సందర్భముగా వెంకన్న జాదవ్ ఇ.డి మాట్లాడుతూ సింగరేణి సంస్థ బొగ్గును తీసే ప్రక్రియలో భాగంగా మరియు బొగ్గును రవాణా చేసే ప్రక్రియలో భాగంగా కొంత ప్రకృతికి విఘాతం అవుతుందని దాన్ని పూడ్చడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా కనీసం మనిషికి 100 మొక్కలు నాటి సింగరేణి పరిసర ప్రాంతాలను హరితవనాలుగా స్వచ్ఛమైన ప్రాణవాయును ఇచ్చె ప్రకృతి వనరులు మార్చాలని తెలిపారు. మానవ మనుగడ కోసం ప్రకృతిని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని, ఈరోజు మనం నాటే మొక్కలు వృక్షాలుగా మారి భవిష్యత్ తరాలకి ప్రాణవాయువును ఇస్తాయని అదే విధంగా వాతావరణ సమతుల్యతను కాపాడుతాయని అనేక జీవజాతులకు ఆవాస కేంద్రాలుగా మారుతాయని తెలిపారు.ఆలాగే జిడికే.5 ఓపెన్ కాస్ట్ కుడా సందర్శించడం జరిగినది. ఇట్టి ఓపన్ కాస్ట్ గనిలో జరుగుతున్న పనులను పరిశీలన చేసారు బొగ్గు తీయు క్రమంలో రక్షణ అధిక ప్రాదాన్యత ఇచ్చి నాణ్యతతో కూడిన బొగ్గును ఉత్పత్తి చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ. 1 జిఎం శ్రీ డి. లలిత్ కుమార్, జియం క్వాలిటి మజుందార్, ఓసి5 ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, డీజిఎం ఫారెస్ట్రీ బానోత్ కర్ణ, డిజియం క్వాలిటి హరిసింగ్, మేనేజర్స్ రమేష్, అనిల్ గబాలే, సేఫ్టీ ఆఫీసర్ పోనగోటి శ్రీనివాస్ అధికారులు సురేందర్ రాజు, బ్రహ్మాజీ, దీటి చంద్రమౌళి, వీరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఓసిపి2 టీబీజీకేఎస్ పిట్ కమిటీ నియామకం

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 13 అక్షరం న్యూస్:**
తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి సూచనలు మేరకు అర్జీ త్రి ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య శనివారం ఓసిపి 2 తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం నూతన పిట్ కమిటీ నియామకం చేపట్టారు.ఓసిపి 2 పిట్ సెక్రెటరీగా వేముల రవిశంకర్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీగా వీరగోని సంతోష్ గౌడ్, బేస్ వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీగా చిప్ప సురేష్, రిలేఏ ఇన్చార్జిగా బర్ల సుధాకర్ ,రిలేబి ఇన్చార్జిగా పోయిల భూమయ్య, రిలే సి ఇంచార్జిగా సామల రాజు లను నియమించడం జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులందరినీ గని మేనేజర్ కే రామారావు, సంక్షేమ అధికారిని ప్రీతి కి పరిచయం చేశారు.ఈ సందర్భంగా టీబీజీకేఎస్ నాయకులు నూతన కమిటీ సభ్యులతో కలిసి అధికారులతో మాట్లాడుతూ ఓసి 2 గని లో కార్మికుల సమస్యల పరిష్కారానికి కంపెనీ నిర్దేశించిన బొగ్గు, ఓబి ఉత్పత్తి లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయడం లోను బాధ్యతాయుతంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం వ్యవహరిస్తుందని హామీ ఇచ్చారు కార్మికుల సమస్యల కోసం అధికారుల దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపుతూ నూతన కమిటీకి సహకరించాలని మేనేజర్ ని కోరారు. ఈ సందర్భంగా గని మేనేజర్ రామారావు పరస్పర సహకారం తప్పకుండా ఉంటుందని అందరం కలిసి కంపెనీ పురోభివృద్ధికి కార్మికుల సంక్షేమానికి కృషి చేద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సంపత్ రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు కేశవరావు, దేవ శ్రీనివాస్, పాశం శ్రీనివాస్ రెడ్డి, నడిపెల్లి ప్రదీప్ రావు ,గట్టు శ్రీనివాస్ , రమేష్ ఊరడి, బోయిన్పల్లి శ్రీకాంత్ రావు, డివిజన్ కమిటీ నాయకులు సుద్దాల తిరుపతి ,గండి శ్రీనివాస్, దాసరి మల్లేష్, ఎండి షరీఫ్, ఎల్ పి ఫిట్ సెక్రటరీ వివి గౌడ్ నాయకులు కొప్పుల సురేష్ కుమ్మరిగుంట వెంకటేశం, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం నిర్లక్ష్యం

-మితిమీరిన రాజకీయ జోక్యం తో కార్మిక సమస్యలను పక్కదారినా పెట్టేస్తున్నారు

-ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వై వి రావు

-సీఎండీ స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశం బహిష్కరించిన గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 13 అక్షరం న్యూస్:**

గత సంవత్సర కాలంగా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి తో పలు కార్మిక సమస్యల పై రెండు సార్లు డెరైక్టర్ పా ఒకసారి సంస్థ సీఎండీ తో పలు అంశాల మీద చర్చ చేసి సత్వరమే కీలక నిర్ణయాలు తీసుకుని వాటిని అమలుపరుస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం ఇప్పటికీ ఆ సమస్యల పట్ల సర్క్యులర్ లు జారీచేయకుండా జాప్యం చేస్తుండటం మితిమీరిన రాజకీయ జోక్యం తో కార్మిక సమస్యలను పక్కదారి పట్టించడం చేస్తున్నారని ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవి రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆర్జీ -3 డివిజన్ సెంటినరీ కాలనీలోని కేవిల్ మహేంద్ర భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ తో సెప్టెంబర్ 12 శుక్రవారం జరగాల్సిన సీఎండీ స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించిన పలు విషయాలును కార్మికులకు వివరించారు.ప్రతి మీటింగ్ లో మారుపేర్ల సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం వాటి అమలకు అడ్వకేట్ జనరల్ తో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని దాటవేస్తూ కనీసం సమస్య పరిష్కారం కోసం సర్క్యులర్ లు కూడా ఇవ్వకుండా బాధిత కార్మికులను మోసం చేస్తున్నట్లు తెలిపారు. సొంత ఇంటి పథకం కింద కమిటీ వేసి విధివిధానాలు ప్రకటించి అందుకు అనుగుణంగా అమలు పరుస్తామని తెలిపిన యాజమాన్యం కనీసం కమిటీ లో సభ్యులను కూడా ఇంతవరకు ఏర్పాటు చేయలేదని అన్నారు.

మెడికల్ బోర్డు విషయంలో ఏసీబీ విచారణ పేరుతో మెడికల్ బోర్డ్ నిర్వహించకుండా కార్మికుల పిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎప్పటిలాగే యధావిధంగా బోర్డు నిర్వహించాలని డిమాండ్ చేశారు.వాస్తవ లాభాలు ప్రకటించి అందులో 35శాతం కార్మికులకు లాభాల వాటా ఇవ్వాలన్నారు. ఇన్కమ్ టాక్స్ పేర్క్ విషయంలో లాభాల వాటా కు ముడి పెడుతూ యాజమాన్యం కొర్రీలు పెట్టడం సమంజసం కాదని లాభాల వాటా కార్మికుల కష్టానికి ప్రతిఫలంగా అనాడు ఏఐటీయూసీ పోరాటాలు చేసి సాధించిన హక్కు అని ఇన్కమ్ టాక్స్ పేర్క్ రిటర్న్ విషయంలో దానికి సంబంధం లేకుండా కోల్ ఇండియా మాదిరి పెర్క్ మీద రిటర్న్ యజమాన్యమే భరించాలని డిమాండ్ చేశారు. ఎన్నడు లేని విధంగా ట్రాన్స్ఫర్ పాలసీ నీ తీసుకువచ్చి కార్మికులను బదిలీ చేసే విషయంలో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు.ఈ పీ ఆపరేటర్ ల విషయంలో ఒప్పుకున్న ప్రమోషన్ పాలసీ మీద కూడా ఇంతవరకు సర్క్యులర్ లు ఇవ్వలేదన్నారు. డిస్మిస్ కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలని కోరగా వారి పై నిర్ణయాన్ని నాన్చివేత ధోరణితో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. అన్ని కేడర్ స్కీమ్ లు పరిష్కరించాలని డిమాండ్ చేయగా వాటి మీద కూడా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతనాలు ఇవ్వాలని సమావేశంలో డిమాండ్ చేశారు.అర్హత కలిగిన ఓవర్మన్ ల ప్రమోషన్ పాలసీ పట్ల కూడా ఆదేశాలు జారీచేయలేదని ఖాళీలు లేవని తాత్సారం చేయడం పట్ల గుర్తింపు కార్మిక సంఘం నాయకులు మండిపడ్డారు.క్లరికల్ ఖాళీలు పూరించాలని రెండు సంవత్సరాల నుండి కనీసం క్లర్క్ పోస్ట్ ల కోసం రాతపరీక్ష కూడా పెట్టకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.న్ -1 ప్లే డే విధానం తీసివేసి కార్మికులకు పాత పద్ధతిలోనే ప్లే డే లు, పీహెచ్డీ, ఓటి లు ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ సెక్రటరీ జూపాక రామచందర్, బ్రాంచ్ కార్యదర్శి ఎం ఆర్ సి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి కిరణ్ , సహాయ బ్రాంచ్ కార్యదర్శి డిటి రావు, బ్రాంచ్ ఆర్గనైజ్ సెక్రటరీ మల్లేష్, రంజిత్ ఫిట్స్ సెక్రటరీ సి.ఎస్.పి గంధం శీను, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ఎన్ రమేష్, ఏ ఎల్ పి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ శ్రీ శ్రీనివాస రెడ్డి, కేత శీను ఓసిపి టు అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ సంపత్ , ఎం సురేష్,మైన్స్ కమిటీ మెంబర్స్ శివ సురేందర్ సోషల్ మీడియా ఇన్చార్జ్ పరిపూర్ణ టి ముండయ్య తదితరులు పాల్గొన్నారు.

పలు సమస్యలపై దక్షణ మధ్య రైల్వే జీఎం గారికి వినతి పత్రం అందజేసిన బిజేపి

# రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి..!



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 13 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

రామగుండం రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనుల పరిశీలనలో భాగంగా శనివారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సందర్శించారు.ఈ సందర్భంగా రామగుండం బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి శ్రీమతి కందుల సంధ్యారాణి గారు పలు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు.రైల్వే స్టేషన్ ఆధునీకరణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం పలు రైల్వే స్టేషన్ల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రామగుండం రైల్వే స్టేషన్‌ను పరిశీలించడానికి వచ్చిన జీ.ఎం లికందుల సంధ్యారాణి రైలు సమస్యల గురించి వివరించారు.కుందనపల్లి గ్రామం ఎల్సీ గేట్ 49 వద్ద ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని కోరారు.ప్రతిరోజూ రామగుండం స్టేషన్ నుండి సుమారు 200 నుండి 250 రైళ్లు వెళ్ళడం జరుగుతుంది అన్నారు.దీనివల్ల కుందనపల్లి గ్రామం వద్ద ఎల్సీ గేట్ తరచుగా మూసివేసి ఉండటం జరుగుతోందని ఈ గేట్ ద్వారా వెళ్తున్న ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు..దీనివల్ల ముఖ్యంగా ఉద్యోగాలకు వెళ్తున్న సాధారణ ప్రజలకు సమయం వృథా అవుతోందన్నారు...అలాగే కన్నాల మరియు పెద్దంపేట గ్రామాల వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించాలని కోరారు...రామగుండం నగరం ఒక ప్రధాన కార్పొరేషన్‌గా 6 లక్షల జనాభాను కలిగి ఉంది. ఈ ప్రాంతంలో 100 నుండి 125 గ్రామాలు ఉన్నాయి. ఇక్కడ సింగరేణి ఎన్ టి పి సి ఎఫ్ సి ఐ ,, కేసరాం సిమెంట్స్ మరియు అనేక చిన్న స్థాయి పరిశ్రమలు ఉన్నాయి పని ఆయన దృష్టికి తెచ్చారు.ఈ ప్రాంతంలోని అధికారులు, కార్మికులు ఎల్లప్పుడూ రామగుండం స్టేషన్ ద్వారా ఉత్తర మరియు దక్షిణ భారత రాష్ట్రాలకు ప్రయాణిస్తున్నారు.అందువల్ల, రైలు నంబర్ 12656/12655 నవజీవన్ ఎక్స్‌ప్రెస్ (గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు మరియు ఇతర రాష్ట్రాలను కలుపుతుంది) మరియు 12975/12976 జైపూర్ ఎక్స్‌ప్రెస్ (రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాలను కలుపుతుంది) రామగుండం స్టేషన్‌లో ఆగేలా ఆదేశాలు ఇవ్వగలరని కోరారు....ఈ రెండు రైళ్లకిరామగుండం లో హాల్టింగ్ కల్పించాలని ప్రజల్లో పెద్ద ఎత్తున డిమాండ్ ఉందన్నారు. రామగుండంలో ఈ రైళ్ళకి హాల్టింగ్ కల్పిస్తే వేలాది ప్రయాణికులకు ఎంతో సౌకర్యం కలుగుతుందన్నారు...ఈ విషయాలపై జీ.ఎం సానుకూలంగా స్పందిస్తూ, త్వరలో సమస్యలు పరిష్కారమవుతాయని హామీ ఇచ్చారు...

ఈ కార్యక్రమంలో వారి వెంట రేణికుంట నరేందర్, చిలువేరి కుమార్,సింగారం శ్రీకాంత్,ప్రశాంత్,కార్నాకర్,సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# రోగ నిరోధక వ్యవస్థ.. అపోహలు-నిజాలు



అపోహ: విటమిన్ సి తీసుకుంటే జలుబు తగ్గుతుంది.

వాస్తవం: విటమిన్ సి రోగ నిరోధక వ్యవస్థ (ఇమ్యూనిటీ) పనితీరుకు అండగా నిలుస్తుంది. కానీ, ఆరోగ్యవంతులైన పెద్దల్లో సాధారణ జలుబును నివారించలేదని అధ్యయనాలు తెలుపుతున్నాయి. విటమిన్ సి లోపం రోగ నిరోధక వ్యవస్థను బలహీనపర్చవచ్చు కానీ, సప్లిమెంట్లు తీసుకున్నంత మాత్రాన వైరల్ ఇన్ఫెక్షన్లను అడ్డుకోలేదు. అయినప్పటికీ, కొన్ని పరిశోధనల ప్రకారం జలుబుగా ఉన్నప్పుడు రోజుకు 2 గ్రాముల విటమిన్ సి తీసుకుంటే దాని తీవ్రత 20 శాతం వరకు తగ్గించగలదు. కాబట్టి, నివారణ చర్యగా ముందుగా తీసుకునే కంటే జబ్బుగా ఉన్నప్పుడు విటమిన్ సి తీసుకుంటే మరింత ప్రభావం చూపుతుంది.

అపోహ: పరిశుభ్రత (హైజీన్) రోగ నిరోధక వ్యవస్థను బలహీన పరుస్తుంది.

వాస్తవం: మన శరీరం లోపల, శరీరంపై ఉండే సూక్ష్మజీవుల సమూహంలో మార్పులకు అలర్జీతో వచ్చే వ్యాధులు పెరగడానికి లంకె ఉంటుంది. మంచి బ్యాక్టీరియాను పోషించుకోవడం అత్యవసరం. అయితే, అతిసారం, న్యుమోనియా వంటి హానికరమైన ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుకోవడానికి చేతులు కడుక్కోవడం, నాణ్యమైన ఆహారం తినడం లాంటి పరిశుభ్రతకు సంబంధించిన అలవాట్లు పాటించాల్సిందే. అలాగని అతికి పోకుండా కనీస శుభ్రత పాటించడం మాత్రం మర్చిపోకండి.

అపోహ: టీకాల కంటే సహజ రోగ నిరోధకతే మంచిది. వాస్తవం: ఇన్ఫెక్షన్ సోకిన తర్వాతనే శరీరంలో సహజ నిరోధకత అభివృద్ధి చెందుతుంది. అయితే సహజ నిరోధకత కొన్ని ఇబ్బందులతో వస్తుంది. పైగా ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి వేర్వేరుగా ఉంటుంది. అధ్యయనాల ప్రకారం టీకాలు వ్యాధుల ప్రమాదం లేకుండా బలమైన, లక్షిత రోగ నిరోధకతను అందిస్తాయి. కాబట్టి, ఇన్ఫెక్షన్ మీద ఆధారపడటం కంటే టీకాలతో సురక్షితమైన, నమ్మకమైన ఇమ్యూనిటీని సమకూర్చుకోవచ్చు. అపోహ: వయసు పెరుగుతుంటే రోగ నిరోధకత తగ్గుతుంది.వాస్తవం: రోగ నిరోధకత అన్నిసార్లూ వయసుతోపాటు తగ్గిపోదు. వయసుతోపాటు ఇమ్యూనిటీ వైఫల్యానికి కారణమయ్యే ఇమ్యునోసెనెసెన్స్ కారణంగా కొత్త ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా ప్రతిస్పందించే సామర్థ్యం తగ్గొచ్చు. కానీ, పెద్దలు పాత ఇన్ఫెక్షన్లు, టీకాల కారణంగా అభివృద్ధి చెందిన జ్ఞప్తి కణాలను (మెమరీ సెల్స్) నిలిపి ఉంచుకోగలరు. అలా ఇవి గతంలో పోరాడిన రోగ కారక క్రిములకు వ్యతిరేకంగా రక్షణ కల్పిస్తాయి.

# కోడిగుడ్లను తింటే మంచిది..?

మనం ఆరోగ్యంగా ఉండాలంటే అందుకు ఆరోగ్యకరమైన ఆహారాలను తినాల్సి ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. కానీ నేటి ఉరుకుల పరుగుల బిజీ యుగంలో చాలా మంది జంక్ ఫుడ్‌కు అలవాటు పడ్డారు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మొదలుకొని రాత్రి తినే డిన్నర్ వరకు జంక్ ఫుడ్‌నే ఎక్కువగా తింటున్నారు. అలాగే వేళ తప్పించి భోజనం చేస్తున్నారు. రాత్రి పూట కూడా ఆలస్యంగా ఆహారం తీసుకుంటున్నారు. ఇదంతా అస్తవ్యస్తమైన జీవనశైలి కిందకు వస్తుంది. దీంతో ఆరోగ్య సమస్యలను చేజేతులా కొని తెచ్చుకుంటున్నారు. అందుకనే ఆరోగ్యవంతమైన ఆహారాలను తినాలని పోషకాహార నిపుణులతోపాటు ఆరోగ్య నిపుణులు కూడా మనకు సూచిస్తుంటారు.

ఇక ఆరోగ్యవంతమైన ఆహారాల విషయానికి వస్తే కోడిగుడ్లు ముఖ్య పాత్ర పోషిస్తాయని చెప్పవచ్చు. ప్రోటీన్లు అధికం..రోజుకు కనీసం ఒక కోడిగుడ్డును ఉడకబెట్టి తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. కోడిగుడ్లలో ప్రోటీన్లు అధిక మొత్తంలో ఉంటాయి. ఒక కోడిగుడ్డును తింటే మనకు సుమారుగా 6 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. ఇవి కండరాలకు శక్తిని, పోషణను అందిస్తాయి. దీంతో మనం చురుగ్గా ఉంటాం. ఉత్సాహంగా పనిచేస్తాం. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ రూపంలో కోడిగుడ్డును తింటే రోజంతా యాక్టివ్‌గా ఉండవచ్చు. ఎంత పనిచేసినా అలసిపోకుండా ఉంటారు. అలాగే కోడిగుడ్లలో కోలిన్ అనే పోషక పదార్థం సమృద్ధిగా ఉంటుంది. ఇది కణాల పనితీరుకు సహకరిస్తుంది. లివర్ పనితీరును మెరుగు పరుస్తుంది. శరీరంలోని కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. కోలిన్ వల్ల శరీరంలో అసిటైల్ కోలిన్ ఉత్పత్తి అవుతుంది. ఇది మన మెదడు పనితీరుకు, జ్ఞాపకశక్తికి, ఏకాగ్రతకు, కండరాల పనితీరుకు ఎంతగానో సహాయ పడుతుంది. కనుక కోడిగుడ్లను తింటే మెదడును యాక్టివ్ గా ఉంచుకోవచ్చు. కంటి చూపు మెరుగు పడుతుంది..కోడిగుడ్లలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. ముఖ్యంగా లుటీన్, జియాజాంతిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు గుడ్లలో సమృద్ధిగా ఉంటాయి. ఇవి కళ్లను సూర్యుని నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల బారి నుంచి రక్షిస్తాయి. దీంతో కళ్లలో శుక్లాలు రాకుండా చూసుకోవచ్చు. వయస్సు మీద పడడం వల్ల కంటి చూపు తగ్గడం అనే సమస్య వస్తుంది. దీన్ని కూడా రాకుండా నివారించవచ్చు. కోడిగుడ్లలో సెలీనియం అధిక మొత్తంలో ఉంటుంది. ఇది శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా కోడిగుడ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## ఎన్ని గుడ్లను తినాలి..?ఇక కోడిగుడ్లను రోజుకు ఎన్ని తినాలి..

అని చాలా మంది సందేహం వ్యక్తం చేస్తుంటారు. ఇందుకు నిపుణులు ఏమని సమాధానం చెబుతున్నారంటే.. ఆరోగ్యవంతమైన వ్యక్తులు రోజుకు 1 నుంచి 2 కోడిగుడ్లను ఉడకబెట్టి తినవచ్చు. గుండె జబ్బులు ఉన్నవారు, కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారు డాక్టర్ సలహా మేరకు గుడ్లను తినాలి. వీరు కోడిగుడ్డు తెల్లసొన మాత్రమే తినాలి. అలాగే శారీరక శ్రమ లేదా వ్యాయామం ఎక్కువగా చేసేవారు రోజుకు 2 నుంచి 4 కోడిగుడ్లను తినవచ్చు. ఇలా కోడిగుడ్లను తింటే

# రాత్రి పూట ఈ ఆహారాలను తినండి..

## పడుకున్న వెంటనే గాఢంగా నిద్ర పట్టేస్తుంది..



ప్రస్తుత తరుణంలో చాలా మంది నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. నిత్యం అనేక సందర్భాల్లో ఒత్తిడిని ఎదుర్కోవడంతోపాటు ఆలస్యంగా భోజనం చేయడం, మెడిసిన్లను వాడడం వంటి కారణాల వల్ల చాలా మందికి సరిగ్గా నిద్ర పట్టడం లేదు. దీంతో రాత్రి పూట ఆలస్యంగా నిద్రపోతున్నారు. ఉదయం కూడా ఆలస్యంగా నిద్ర లేస్తున్నారు. అయితే కొన్ని రకాల ఆహారాలను రోజూ రాత్రి భోజనం అనంతరం తీసుకున్నట్లయితే దాంతో మైండ్ రిలాక్స్ అవడమే కాకుండా పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారని, నిద్ర కూడా చక్కగా పడుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. నిద్ర బాగా పట్టాలంటే అందుకు ట్యాబ్లెట్లను వాడాల్సిన పనిలేదు, మద్యం సేవించాల్సిన అవసరం అసలే లేదు. పలు ఆహారాలను రోజూ రాత్రి పూట తీసుకుంటే చాలని అంటున్నారు. ఇక ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.కివి పండ్లు..రోజూ రాత్రి భోజనం చేసిన అనంతరం కివి పండ్లను తింటే మైండ్ రిలాక్స్ అవుతుంది. గాఢ నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే నిద్రలోకి జారుకుంటారు. కివి పండును తినడం వల్ల మన శరీరంలో సెరొటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది హ్యాపీ హార్మోన్. కనుక మన మూడ్ మారుతుంది. మైండ్ రిలాక్స్ అవుతుంది. దీంతో నిద్ర గాఢంగా వచ్చేస్తుంది. ఒక అధ్యయనం ప్రకారం రాత్రి పూట భోజనం చేసిన తరువాత కివిని నాలుగు వారాల పాటు తిన్న పేషెంట్లలో నిద్ర బాగా పట్టిందట. కివి పండ్లను తినని వారిలో నిద్ర సరిగ్గా పట్టలేదట. అలాగే కివి పండ్లను తిన్నవారు రాత్రి పూట నిద్ర లేచే సంఖ్య కూడా తగ్గిందని సైంటిస్టులు చెబుతున్నారు. కివి పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు నిద్ర బాగా వచ్చేలా చేస్తాయని అంటున్నారు. కనుక రోజూ రాత్రి భోజనం అనంతరం ఒక కివి పండును తింటుంటే గాఢ నిద్రలోకి జారుకోవచ్చు.

**గుమ్మడికాయ విత్తనాలు..**

గుమ్మడికాయ విత్తనాలను తింటున్నా కూడా ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. గుమ్మడికాయ విత్తనాల్లో మెగ్నిషియం అధికంగా ఉంటుంది. అందువల్ల ఈ విత్తనాలను తింటే శరీరంలో మెగ్నిషియం శాతం పెరుగుతుంది. ఇది నిద్రను ప్రోత్సహిస్తుంది. దీంతో పడుకున్న వెంటనే గాఢంగా నిద్ర పడుతుంది. గుమ్మడికాయ విత్తనాలను తినడం వల్ల శరీరానికి మెగ్నిషియం సమృద్ధిగా లభిస్తుంది. ఇది గాబా అనే ఒక న్యూరో ట్రాన్స్‌మిటర్‌ను యాక్టివేట్ చేస్తుంది. దీంతో నాడీ మండల వ్యవస్థ ప్రశాంతంగా మారుతుంది. దీని వల్ల నిద్ర వస్తుంది. పడుకున్న వెంటనే నిద్రలోకి జారుకుంటారు. కనుక రోజూ రాత్రి గుమ్మడికాయ విత్తనాలను తింటే మంచిది. ఉదయం వీటిని నానబెట్టి అదే రోజు రాత్రి వీటిని తింటే మేలు జరుగుతుంది.




# 1,160 కోట్ల బ్యారళ్ల చమురు నిక్షేపాలు

## పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ వెల్లడి

న్యూఢిల్లీ: అండమాన్ సముద్ర జలాల్లో భారీ చమురు నిక్షేపాలు బయటపడినట్టు సమాచారం. ఈ సముద్రంలో చమురు, సహజవాయు నిక్షేపాల కోసం ప్రభుత్వ రంగంలోని ఆయిల్ ఇండియా, ఓఎన్‌జీసీ జరుపుతున్న అన్వేషణ ఒక కొలిక్కి వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఈ సముద్ర జలాల్లో దాదాపు 1,84,440 కోట్ల లీటర్ల (సుమారు 1,160 కోట్ల బ్యారళ్లు)కు సమానమైన భారీ చమురు నిక్షేపాలు గురించిన శుభవార్త త్వరలోనే దేశ ప్రజలకు అందిస్తామని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి సూచనప్రాయంగా వెల్లడించారు. ఈ నిక్షేపం ఇటీవల దక్షిణ అమెరికాలోని గయానాలో కనుగొన్నంత భారీ స్థాయిలోనే ఉంటుందన్నారు. దీంతో దేశ చమురు, గ్యాస్ ఉత్పత్తిలో అండమాన్ నికోబార్ దీవులు కూడా చేరనున్నాయి. హెస్ కార్పొరేషన్, చైనాకు చెందిన సీఎన్‌ఓసీ కంపెనీలు గయానాలో ఇటీవల 1,160 కోట్ల పీపాల భారీ చమురు నిక్షేపాన్ని కనుగొన్నాయి. దీంతో చమురు నిక్షేపాలపరంగా గయానా ప్రపంచంలో 17వ స్థానానికి చేరింది. వెలికితీత ఖర్చే..అయితే అండమాన్ సముద్రంలో చమురు, గ్యాస్ నిక్షేపాల వెలికితీత అంత తేలిక కాదని కేంద్ర మంత్రి హర్‌దీప్ సింగ్ తెలిపారు. ఇందుకోసం ఒక్కో బావి తవ్వకం కోసం ఎంతలేదన్నా 10 కోట్ల డాలర్ల (సుమారు రూ.850 కోట్లు) వరకు ఖర్చవుతుందన్నారు. గయానాలోనూ కొత్త చమురు, గ్యాస్ నిక్షేపాల ఆచూకీ కోసం 44 బావులు తవ్వాల్సి వచ్చింది. ఇందుకోసం అధునాతన టెక్నాలజీతో పాటు ఒక్కో బావి తవ్వకం కోసం 10 కోట్ల డాలర్ల వరకు ఖర్చు చేశారు. గత ఆర్థిక సంవత్సరం ఓఎన్‌జీసీ దేశంలోని వివిధ ప్రాంతాల్లో చమురు, గ్యాస్ నిక్షేపాల అన్వేషణ, ఉత్పత్తి కోసం రూ.37,000 కోట్లు ఖర్చు చేసింది. ఇందులో పెద్ద మొత్తం అండమాన్, నికోబార్ సముద్ర జలాల్లో బావుల తవ్వకం కోసం ఖర్చు చేసినట్టు అధికార వర్గాలు చెప్పాయి. చమురుకు ఢోకా లేదు..మరోవైపు మన దేశంలో ముడి చమురుకు ఎలాంటి కొరత లేదని అధికార వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం మూడు నెలల అవసరాలకు సరిపడా ముడి చమురు నిల్వలు ఉన్నట్టు తెలిపాయి. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో అధికార వర్గాలు ఈ విషయం వెల్లడించడం విశేషం. అయితే ఇరాన్ హోర్మోజ్ జలసంధిని మూసివేస్తే మాత్రం మన చమురు సరఫరాలకు ముప్పు తప్పకపోవచ్చన్నారు. ఆ ప్రమాదం లేనంత వరకు పీపా చమురు ధర కూడా 75 డాలర్లు మించక పోవచ్చని అధికార వర్గాలు తెలిపాయి. ఈ వారం కీలక భేటీ.. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంపై అధికార, వాణిజ్య వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. దీనిపై చర్చించేందుకు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ వారం కీలక సమావేశం నిర్వహిస్తోంది. నౌకాయాన కంపెనీలు, కంటైనర్ కంపెనీలు, ఎగుమతిదారుల, వాణిజ్యంతో సంబంధం ఉన్న ఇతర సంస్థల ప్రతినిధులనూ ఈ సమావేశానికి ఆహ్వానించినట్టు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ కార్యదర్శి సునీల్ భర్త్వాల్ చెప్పారు. తాత్కాలిక ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బీటీఏ) కోసం భారత-అమెరికా మధ్య జరుగుతున్న చర్యలు జూలై 9 లోగానే ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉందని తెలిపారు.





# యుద్ధ భయాలు బేఖాతరు

**ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధ భయాలను పక్కన పెట్టి మదుపరులు కొనుగోళ్లపై దృష్టి సారించడంతో స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు సోమవారం మంచి లాభాలను...**

**యుద్ధ భయాలు బేఖాతరు 678 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్**

**రూ.3.31 లక్షల కోట్ల సంపద వృద్ధి**



ముంబై: ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధ భయాలను పక్కన పెట్టి మదుపరులు కొనుగోళ్లపై దృష్టి సారించడంతో స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు సోమవారం మంచి లాభాలను నమోదు చేశాయి. ఒక దశలో 747 పాయింట్లు ఎగబాకిన సెన్సెక్స్.. చివరికి 677.55 పాయింట్ల లాభంతో 81,796.15 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 227.90 పాయింట్ల వృద్ధితో 24,946.50 వద్ద ముగిసింది. గత వారాంతంలో భారీగా పెరిగిన ముడి చమురు ధరలు మళ్లీ తగ్గుముఖం పట్టడం, అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఆయిల్ అండ్ గ్యాస్, ఐటీ రంగ షేర్లలో వాలూ బైయింగ్‌కు పాల్పడటం ర్యాలీకి దోహదపడింది. కాగా ఈక్విటీ వర్గాల సంపదగా భావించే బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.3.31 లక్షల కోట్ల పెరుగుదలతో రూ.450.52 లక్షల కోట్లకు (5.24 లక్షల కోట్ల డాలర్లు) చేరింది.

నెలాఖరుకు హెచ్‌డీబీ ఫైనాన్షియల్ ఐపీఓ: హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ రూ.12,500 కోట్ల ఐపీఓ ఈ నెలాఖరులో (25-27తేదీల్లో) మార్కెట్లోకి రానున్నట్లు సమా చారం. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల్లో ఇప్పటివరకిదే అతిపెద్ద ఐపీఓ కానుంది. ఐపీఓలో భాగంగా కంపెనీ రూ.62,000 కోట్ల మార్కెట్ విలువను ఆశిస్తోంది.

# ధనియాలతో నీళ్లను ఇలా తయారు చేసి తాగండి.. ఎన్నో లాభాలు కలుగుతాయి..!

ధనియాలను మనం వంటి ఇంటి మసాలా దినుసులుగా ఎప్పటినుంచో ఉపయోగిస్తున్నాం. అయితే ఆయుర్వేద ప్రకారం ఈ దినుసులు అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. పలు ఆయుర్వేద ఔషధాల తయారీలోనూ ధనియాలను ఉపయోగిస్తారు. అలాగే మసాలా వంటకాల్లోనూ వీటిని వాడుతారు. అయితే కేవలం రుచి, వాసనను అందిండమే కాదు, మనకు ఇవి ఆరోగ్య ప్రయోజనాలను కలగజేస్తాయి. ధనియాలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ధనియాలతో తయారు చేసే నీళ్లను తాగితే ఎంతో మేలు జరుగుతుందని వారు చెబుతున్నారు. ధనియాల నీళ్లను తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గిపోతాయి.

షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్‌కు.. ధనియాల నీళ్లను తాగుతుంటే షుగర్ లెవల్స్ సైతం తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఈ నీళ్లు ఎంతగానో పనిచేస్తాయి. ధనియాల నీళ్లను తాగితే ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుంది. శరీరం ఇన్సులిన్‌ను బాగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ధనియాల నీళ్లను తాగితే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. వీటిల్లో క్వర్సెటిన్, టెర్పినైన్, టోకోఫెరాల్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతాయి. సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. ధనియాల నీళ్లను తాగడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. గుండె సురక్షితంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

ఏ సమయంలో తాగాలి..?బరువు తగ్గాలనుకునే వారు, లివర్ వ్యాధులు ఉన్నవారు, చర్మ సమస్యలకు కూడా ధనియాల నీళ్లు ఎంతగానో పనిచేస్తాయి. ధనియాల నీళ్లను తాగితే శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. మోకాళ్లు, కీళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ధనియాల నీళను తాగితే మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. చురుగ్గా ఉంటారు. ఉత్సాహంగా మారుతారు. నీరసం, అలసట తగ్గిపోతాయి. ధనియాల నీళ్లను రోజూ ఉదయం పరగడుపునే తాగవచ్చు. లేదా భోజనం చేయడానికి 45 నిమిషాల ముందు తాగాలని ఆయుర్వేదం చెబుతోంది. ధనియాలను రాత్రి పూట నీటిలో నానబెడితే మరుసటి రోజు మొత్తం ఆ నీళ్లను కొద్ది కొద్దిగా కూడా తాగుతూ ఉండవచ్చు.

ఇలా కూడా చేయవచ్చు..ఇక ధనియాల నీళ్లను కేవలం ధనియాలను నానబెట్టి మాత్రమే కాదు, ధనియాలను నీటిలో వేసి మరిగించి కూడా తయారు చేయవచ్చు. ఇలా ఏ రకంగా అయినా సరే ధనియాల నీళ్లను తయారు చేసి తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ధనియాలు అనేక వ్యాధులను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయని అంటున్నారు. అలర్జీలు ఉన్నవారు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు ధనియాల నీళ్లను తాగకూడదు.



# పాయాను తరచూ తింటే కలిగే లాభాలు ఇవే..



చల్లని వాతావరణంలో వేడి వేడి పాయా తింటే వచ్చే మజానే వేరుగా ఉంటుంది కదా. పాయాను చాలా మంది రోటీలతో తింటారు. బ్రెడ్‌తో కూడా తినవచ్చు. కొందరు అన్నంతో తింటారు. ఎలా తిన్నా కూడా పాయా మనకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. పాయా సూప్‌ను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పాయా సూప్‌ను తీసుకోవడం వల్ల అనేక పోషకాలు లభిస్తాయి. ముఖ్యంగా ఇందులో కొల్లాజెన్ ఉంటుంది. ఇది వండిన తరువాత గెలాటిన్‌లా మారుతుంది. ఈ క్రమంలో గెలాటిన్ మన శరీరానికి ఉపయోగపడే అనేక అమైనో ఆమ్లాలను కలిగి ఉంటుంది. అమైనో ఆమ్లాలు మనకు శక్తిని అందిస్తాయి. కండరాల నిర్మాణానికి దోహదం చేస్తాయి. కనుక పాయాను తింటే శరీరానికి శక్తి లభించి ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా ఉంటారు. ఎముకల ఆరోగ్యానికి.. పాయాలో అనేక రకాల మినరల్స్ ఉంటాయి. క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్, ఐరన్, జింక్, సెలీనియం అధికంగా ఉంటాయి. ఇందులో విటమిన్లు ఎ, కె, పలు రకాల బి విటమిన్లు, విటమిన్ ఇ కూడా ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. పాయాను తరచూ తీసుకోవడం వల్ల శరీరంలో అనేక రకాల జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. పాయాను తింటే ఎముకల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. విరిగిన ఎముకలు అతుక్కుంటన్న వారు పాయాను తింటే మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆర్థరైటిస్ నొప్పులు తగ్గుతాయి. కీళ్లలో అరిగిన గుజ్జు తిరిగి ఉత్పత్తి అవుతుంది. దీంతో కీళ్లు మళ్లీ యథావిధిగా పనిచేస్తాయి. నొప్పులు తగ్గుతాయి. జీర్ణ వ్యవస్థకు.. పాయాను తరచూ తినడంవల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. పాయా వల్ల మన శరీరంలోకి విడుదలయ్యే గెలాటిన్ జీర్ణ వ్యవస్థలో పలు అమైనో ఆమ్లాలను ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. గ్లూటామైన్, గ్లైసీన్ అనే అమైనో ఆమ్లాలు ఉత్పత్తి అవుతాయి. ఇవి జీర్ణాశయ గోడలను ఆరోగ్యంగా ఉంచుతాయి. పాయాను తరచూ తింటే అల్సర్, ఇన్‌ఫ్లామేటరీ బౌల్ డిసీజ్ వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. జీర్ణక్రియ సరిగ్గా ఉంటుంది. పాయాలో అనేక అమైనో ఆమ్లాలతోపాటు జింక్, ఐరన్, సెలీనియం అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీంతో శరీరం ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాలను తగ్గిస్తుంది. వ్యాధుల నుంచి త్వరగా కోలుకునేలా చేస్తుంది. వీరు తినకూడదు..పాయా ఉత్పత్తి చేసే కొల్లాజెన్, జెలాటిన్ వల్ల చర్మ ముడతలు పడకుండా దృఢంగా ఉంటుంది. అందువల్ల పాయాను తరచూ తింటుంటే చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. కండరాల నిర్మాణానికి కూడా పాయా ఎంతగానో దోహదం చేస్తుంది. పాయాను తింటుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. డిప్రెషన్ వంటి మానసిక సమస్యలు తగ్గుతాయి. పాయా ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ కొన్ని రకాల వ్యాధులు ఉన్నవారు దీన్ని తినకూడదు. కిడ్నీ వ్యాధులు ఉన్నవారు, శరీరంలో కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు, గుండె జబ్బులు ఉన్నవారు, గౌట్ సమస్యతో బాధపడుతున్నవారు, సోడియం స్థాయిలు అధికంగా ఉన్నవారు పాయాను తినకూడదు.

# పాలకూర జ్యూస్‌ను తాగుతున్నారా..?

పాలకూర మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటుంది. పాలకూరతో చేసే వంటలను అందరూ ఎంతో ఇష్టంగా తింటారు. దీంతో అనేక కూరలు, ఇతర వంటకాలను చేయవచ్చు. ఆరోగ్యంగా ఉండాలంటే పాలకూరను తరచూ తినాలని పోషకాహార నిపుణులు కూడా చెబుతుంటారు. పాలకూరలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. దీన్ని పోషకాలకు నెలవుగా అభివర్ణిస్తుంటారు. పాలకూరను రోజూ తినడం కన్నా జ్యూస్ చేసి తాగితే మేలు అని చాలా మంది బావిస్తుంటారు. ఉదయం పరగడుపునే దీని జ్యూస్‌ను తాగుతుంటారు కూడా. అయితే పాలకూర జ్యూస్‌ను రోజూ తాగే వారు కొన్ని జాగ్రత్తలను తప్పక పాటించాలని, లేకపోతే లాభం కలగకపోగా నష్టం కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇక ఆ జాగ్రత్తలు ఏమిటంటే..

రోజుకు ఎంత తాగాలి..?పాలకూర జ్యూస్‌ను రోజుకు 120 నుంచి 240 ఎంఎల్ మోతాదులోనే తాగాలని, అంతకు మించి తాగకూడదని పోషకాహార నిపుణులు హెచ్చరిస్తున్నారు. పాలకూర జ్యూస్‌ను వారంలో 3 లేదా 4 సార్లు తాగితే చాలు, రోజూ తాగాల్సిన పనిలేదని వారు అంటున్నారు. కేవలం పాలకూర జ్యూస్‌ను మాత్రమే కాకుండా దాంతోపాటు ఇతర పండ్లు, కూరగాయలు, ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను తీసుకుంటే సమతుల ఆహారం లభిస్తుందని వారు అంటున్నారు. అయితే పాలకూర జ్యూస్‌ను ఎప్పుడూ ఒక పోషక పదార్థంగా భావించాలి తప్ప తినే ఆహారానికి బదులుగా కేవలం ఈ జ్యూస్‌ను మాత్రమే తాగి ఉండకూడదని అంటున్నారు. ఇతర ఆహారాలను కూడా తినాలని వారు సూచిస్తున్నారు.



విటమిన్ సి అందేలా..పాలకూర జ్యూస్‌తోపాటు విటమిన్ సి లభించేలా చూసుకోవాలి. దీంతో పాలకూరలో ఉండే ఐరన్‌ను శరీరం ఎక్కువగా శోషించుకుంటుంది. అందుకు గాను పాలకూర జ్యూస్‌లో కొద్దిగా నిమ్మ లేదా నారింజ రసం కలిపి తాగాల్సి ఉంటుంది. దీంతో ఐరన్ సమృద్ధిగా లభించి రక్తం అధికంగా తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. ఎర్ర రక్త కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. పాలకూర జ్యూస్‌ను నేరుగా తాగితే జీర్ణ వ్యవస్థపై భారం పడే అవకాశం ఉంటుంది. కనుక అందులో కొద్దిగా ఏదైనా ఇతర పండ్ల రసం లేదా నీరు కలిపి తాగితే మంచిది. పాలకూర జ్యూస్‌ను తాగడం కొత్తగా మొదలు పెట్టేవారు ముందు చిన్న మొత్తంలో తాగడం మంచిది. తరువాత ఎక్కువ పరిమాణం పెంచవచ్చు.

## నిరుపేద విద్యార్థులకు అండగా ఉంటా..

- సామాజికవేత్త సబ్బని వెంకట్
- హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రభుత్వ విద్య సంస్థలు, ప్రభుత్వ వసతి గృహాలను సందర్శించిన సబ్బాని



కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 13/అక్షరం న్యూస్: హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలను సామాజికవేత్త సబ్బాని వెంకట్ సందర్శించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి పేద విద్యార్థికి అండగా ఉంటానని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తానని విద్యార్థులకు తెలిపారు. హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంకట్ దృష్టికి విద్యార్థులు తీసుకురాగా, మీరు ఎదుర్కొన పైన రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఉన్నత చదువులకు ఉపయోగపడే విధంగా పాఠశాల లో అవసరమైతే నేను పని చస్తున్న సంస్థ, ప్రభుత్వ అధికారుల అనుమతితో విద్యార్థులకు ప్రత్యేక టీచర్లను నియమించి ఉన్నత విద్యకు ఉపయోగపడే విధంగా క్లాసులు నిర్వహించి సహాయ సహకారాలను అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/13 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :
చుంచుపల్లి మండలం పెనుబల్లి గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ గుర్రం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నదానం మహాపుణ్య ఫలమని ఇంతటి భారీ అన్నదాన కార్యక్రమం చేపట్టిన నిర్వాహకులకు ఆ భగవంతుడి ఆశీస్సులు ఎల్లపుడు ఉండాలన్నారు ఈకార్యక్రమములో ,జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు కరీం పాషా, కొత్తగూడెం పట్టణ ఓబిసి అధ్యక్షులు.జయప్రకాష్, బొబ్బాల. వెంకట్ యాదవ్,యువజన కాంగ్రెస్ నాయకులు సాయిచందు , స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులు గా అవార్డు అందుకున్న మర్రి అవినాష్ కు ఘన సన్మానం చేసిన మున్నూరు కాపు సంఘం సభ్యులు



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 13/అక్షరం న్యూస్: జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న సందర్భంగా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం నాయకులు మాట్లాడుతూ మట్టిలో మాణిక్యం. హాలం పట్టిన చేతిలో, కలం పట్టి ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యను అందిస్తూ కరీంనగర్ జిల్లా తెలుగు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందినందుకు మున్నూరు కాపు సంఘం తరపున ప్రత్యేక శు భాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు. మొదటినుండి సామాజిక స్పృహ కలిగిన అవినాష్ నిరంతరం అనేక సామాజిక సేవలలో పాల్గొంటు, సాహిత్యముపై మక్కువతో రచనలు చేస్తూ 'తండ్లాట'అనే కవిత సంకలానాన్ని వేయడం జరిగిందని అన్నారు. మున్నూరు కాపుముద్దుబిడ్డ మా అందరికి గర్వకారణమని జమ్మికుంట మండల మున్నూరు కాపు నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, సీనియర్ కాపు సంఘం నాయకులు కడెం జనార్ధన్, ఆకుల రాజేందర్, పొనగంటి రవికుమార్ (పీజేఆర్) పోచయ్య,ఊడుగుల మహేందర్, పొనగంటి సందీప్, సిరియాల విజయ్,పొనగంటి ప్రశాంత్,ఆకుల రాము, ఆకుల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసు లు నమోదు చేస్తాం

**ఎల్లారెడ్డి పట్టణ ఎస్సై2: సుబ్రహ్మణ్య చారి**



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 13/ అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో శనివారం సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఎల్లారెడ్డి ఎస్సై (2) సుబ్రహ్మణ్య చారి ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలుచేపట్టిముగ్గురిపై కేసులునమోదు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మద్యం సేవించి వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదని ఎంతటి వారైనా కేసులు నమోదుచేస్తామనిహెచ్చరించారు ఆయన తో పాటు సిబ్బంది రమేష్ సంతోష్ అర్చన స్వామి గౌడ్ పాల్గొన్నారు

## మహమ్మద్ అయూబ్ తల్లి ఇటీవాలా స్వర్గస్టులైన సందర్భంలో కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి కొండ సురేఖ, ఏం ఎల్ ఏ లు నాయిని రాజేందర్ రెడ్డి, కే. నాగరాజు





వరంగల్ జిల్లా / వరంగల్ టౌన్ / సెప్టెంబర్ 13 /అక్షరం న్యూస్ -:
వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఎల్ బి నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ అయూబ్ తల్లి ఇటీవలా పరమపదించడం జరిగింది. అయూబ్ ని వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర దేవాదయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండ సురేఖ శనివారం వారి స్వగృహం కు వచ్చి అయూబ్ ను పరామర్శినారు. మహమ్మద్ అయూబ్ కు మరియు వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం చెప్పినారు. మరియు వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధనపేట శాసనసభ్యులు కే. నాగరాజు , రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నామిండ్ల శ్రీను , డి సి సి బ్యాంకు చైర్మన్ రవీందర్ తదితర ప్రముఖులు పరామర్శిచ్చించి తమ ప్రఘడ సానుభూతిని తెలియపర్చారు. ఈ కార్యక్రమం లో నవీన్ రాజ్ జోషి కార్పొరేటర్ మరియు తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గన్నారు.





## కొత్తగూడెం జాతీయ లోక్ అదాలత్ కు అనూహ్యా స్పందన




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /13 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:
కొత్తగూడెం జిల్లా కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ లోక్ అదాలత్‌కు కక్షిదారుల నుండి అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అన్ని కోర్టుల్లో 11 బెంచీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈసారి జాతీయ లోక్ అదాలత్‌కు అనూహ్య స్పందన లభించిందని చెప్పారు. రాజీమార్గంలో కేసుల పరిష్కారంకోసం కక్షిదారులు పెద్దఎత్తున ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇందుకు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు యంత్రాంగం చేసిన కృషిని కొనియాడారు.

వైవాహిక వివాదాన్ని సామరస్యంతో పరిష్కరించుకొని ఒక్కటైన దంపతులకు అవార్డు అందజేసి అభినందించారు. రాజీమార్గమే రాజమార్గమని, చిన్న తగాదాలను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకుని స్నేహపూర్వక వాతావరణంలో ఉండాలని కక్షిదారులకు సూచించారు. కేసులను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ మంచి అవకాశం కల్పిస్తోందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో కేసు పరిష్కారమై అవార్డు పాస్ చేస్తే అది అంతిమ తీర్పు అవుతుందన్నారు. కక్షిదారులకు పులిహోర, మంచినీటి సదుపాయాన్ని ఎస్బిఐ వారి సౌజన్యంతో కల్పించారు.జాతీయ లోక్ అదాలత్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా 4576 కేసులు పరిష్కారం అయ్యాయి.జిల్లా వ్యాప్తంగా పరిష్కారమైన కేసుల వివరాలు

**1.కొత్తగూడెం**

సివిల్ కేసులు -32
24 మోటార్ వాహన ప్రమాద కేసులలో కోటి 32 లక్షల 85 వేల రూపాయలకు పరిష్కారం అయింది.
క్రిమినల్ కేసులు -2023
పిఎల్ సి కేసులు బ్యాంకు కేసులు: 278
మొత్తం పరిష్కారమైన కేసులు : 2333

**2. ఇల్లందు**

సివిల్ కేసులు -12
క్రిమినల్ కేసులు -363
పి ఎల్ సి కేసులు -132
మొత్తం పరిష్కారమైన కేసులు : 507

**3.భద్రాచలం**

క్రిమినల్ కేసులు -1106
పి ఎల్ సి కేసులు -74
మొత్తం పరిష్కారమైన కేసులు :1180

**4. మణుగూరు**

క్రిమినల్ కేసులు -489
పి ఎల్ సి కేసులు : 67
మొత్తం పరిష్కారమైన కేసులు : 556

ఈ కార్యక్రమంలో మెజిస్ట్రేట్లు కె. సాయి శ్రీ, బి. రవికుమార్, వి.వినయ్ కుమార్, స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు , పి. పివిడి లక్ష్మి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జే .గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి బాగం మాధవరావు, చీఫ్ డిఫెన్స్ లిగలు ఎయిడ్ కౌన్సిల్ వి. పురుషోత్తం రావు, డిప్యూటీ లీగల్ఎయిడ్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, సీనియర్-జూనియర్ న్యాయవాదులు, బ్యాంక్ అధికారులు, పోలీసు అధికారులు, జిల్లా కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కిరణ్ కుమార్, కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు సంస్కృతి సంప్రదాయాలను కాపాడే విద్యా సంస్థ శ్రీ సరస్వతి శిశు మందిర్

**మేము విదేశాల్లో, వ్యాపారంలో స్థిరపడ్డామంటే శ్రీ శిశు మందిర్ విద్య సంస్థలో చదవడం వలన సాధ్యమైంది.**

**పూర్వ విద్యార్థి.గర్రెపల్లి అరుణ్ కుమార్**

కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 13/అక్షరం న్యూస్: జమ్మికుంట పట్టణంలోని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి గర్రెపల్లి అరుణ్ కుమార్ మాట్లాడుతూ గత 22 సంవత్సరాల క్రితం శ్రీ సరస్వతి శిశు మందిర్ లో 10వ తరగతి పూర్తి చేసుకొని వ్యాపారంలో కావచ్చు, ఉద్యోగాలు కావచ్చు, విదేశాల్లో కావచ్చు స్థిరపడ్డామంటే మా గురులు చెప్పిన విద్య మాకు ఆదర్శమని అలాంటి విద్యాసంస్థని మేము ఎప్పటికీ మర్చిపోమని అరుణ్ కుమార్ అన్నారు. పూర్వ విద్యార్థుల కు విద్యాబుద్ధులు నేర్పిన ఆచార్యులు అందరూ హాజరై విద్యార్థులను చూడగానే ఆనందభాష్పాలతో వారు మంచి అనుభూతిని చూపించారని శ్రీ విద్యారణవాస విద్యాలయ అధ్యక్షుడు డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు , హుజరాబాద్ మాజీ చైర్మన్ గందె శ్రీనివాస్ రాధిక ,విద్యాపీఠం జిల్లా కార్యదర్శి తెల్లా రాజమౌళి, సమితి కార్యదర్శి ఆకుల రాజేందర్ , ప్రబంధకారిని అధ్యక్షుడు కార్యదర్శులు శీలం శ్రీనివాస్ ,దాసరి రవీందర్, శ్రీ విద్యారణవాస ప్రబంధకారిణి అధ్యక్ష కార్యదర్శులు ముక్క జితేందర్ గుప్తా, ఆకుల రాజయ్య, బచ్చు శివకుమార్, డింగిరి రవికుమార్, ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ మరియు ఆచార్యులు పూర విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సిఎండి స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశం బహిష్కరించిన గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ

### స్ట్రక్చర్ కమిటీ లో జరిగిన ఒప్పందాలు సర్క్యులర్ లు జారీ చేయకుండా జాప్యం చేస్తుండటం పట్ల గుర్తింపు కార్మిక సంఘం కన్నెర్ర

### కొత్తగూడెం ఏరియాలో కార్మికులతో సమావేశాలు ఏర్పాటు చేసి యాజమాన్యం మొండి వైఖరిని వివరించిన గుర్తింపు కార్మిక సంఘం నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / రుద్రంపూర్ /13 సెప్టెంబర్/ అక్షరం న్యూస్: ఏఐటీయూసీ కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు కొత్తగూడెం ఏరియా లో అన్ని మైన్ మరియు డిపార్ట్మెంట్ లలో గేట్ మీటింగ్స్ ఏర్పాటు చేశారు. గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ తో నిన్న జరగాల్సిన సిఎండి స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించిన పలు విషయాలును కార్మికులకు వివరించారు. గత సంవత్సర కాలంగా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ తో పలు కార్మిక సమస్యల పై రెండు సార్లు డైరెక్టర్ పా మరియు ఒకసారి సంస్థ సిఎండి తో పలు అంశాల మీద చర్చ చేసి సత్వరమే కీలక నిర్ణయాలు తీసుకుని వాటిని అమలుపరుస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం ఇప్పటికీ ఆ సమస్యల పట్ల సర్క్యులర్ లు జారీచేయకుండా జాప్యం చేస్తుండటం మితిమీరిన రాజకీయ జోక్యం తో కార్మిక సమస్యలను పక్కదారి పట్టించడం చేస్తున్నారని ఏఐటీయూసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి మీటింగ్ లో మారుపేర్ల సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం వాటి అమలకు అడ్వకేట్ జనరల్ తో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని దాటవేస్తూ కనీసం సమస్య పరిష్కారం కోసం సర్క్యులర్ లు కూడా ఇవ్వకుండా బాధిత కార్మికులను మోసం చేస్తున్నట్లు తెలిపారు.

సొంత ఇంటి పథకం కింద కమిటీ వేసి విధివిధానాలు ప్రకటించి అందుకు అనుగుణంగా అమలు పరుస్తామని తెలిపిన యాజమాన్యం కనీసం కమిటీ లో సభ్యులను కూడా ఇంతవరకు ఏర్పాటు చేయలేదని అన్నారు. మెడికల్ బోర్డు విషయంలో ఏసీబీ విచారణ పేరుతో మెడికల్ బోర్డ్ నిర్వహించకుండా కార్మికుల పిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎప్పటిలాగే యధావిధంగా బోర్డు నిర్వహించాలని డిమాండ్ చేశారు. వాస్తవ లాభాలు ప్రకటించి అందులో 35శాతం కార్మికులకు లాభాల వాటా ఇవ్వాలన్నారు.

ఇన్కమ్ టాక్స్ పేర్క్స్ విషయంలో లాభాల వాటా కు ముడి పెడుతూ యాజమాన్యం కొర్రీలు పెట్టడం సమంజసం కాదని లాభాల వాటా కార్మికుల కష్టానికి ప్రతిఫలంగా అనాడు ఏఐటీయూసీ పోరాటాలు చేసి సాధించిన హక్కు అని ఇన్కమ్ టాక్స్ పేర్క్స్ రిటర్న్ విషయంలో దానికి సంబంధం లేకుండా కోల్ ఇండియా మాదిరి పెర్క్స్ మీద రిటర్న్ యజమాన్యమే భరించాలని డిమాండ్ చేశారు.

ఎన్నడు లేని విధంగా ట్రాన్స్ఫర్ పాలసీ నీ తీసుకువచ్చి కార్మికులను బదిలీ చేసే విషయంలో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. ఈ పీ ఆపరేటర్ ల విషయంలో ఒప్పుకున్న ప్రమోషన్ పాలసీ మీద కూడా ఇంతవరకు సర్క్యులర్ లు ఇవ్వలేదన్నారు.

డిస్మిస్ కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలని కోరగా వారి పై నిర్ణయాన్ని నాన్చివేత ధోరణితో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. అన్ని కేడర్ స్కీమ్ లు పరిష్కరించాలని డిమాండ్ చేయగా వాటి మీద కూడా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతనాలు ఇవ్వాలని సమావేశంలో డిమాండ్ చేశారు. అర్హత కలిగిన ఓవర్మన్ ల ప్రమోషన్ పాలసీ పట్ల కూడా ఆదేశాలు జారీచేయలేదని ఖాళీలు లేవని తాత్సారం చేయడం పట్ల గుర్తింపు కార్మిక సంఘం నాయకులు మండిపడ్డారు. క్లరికల్ ఖాళీలు పూరించాలని రెండు సంవత్సరాల నుండి కనీసం క్లర్క్ పోస్ట్ ల కోసం రాతపరీక్ష కూడా పెట్టకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ -1 ప్లే డే విధానం తీసివేసి కార్మికులకు పాత పద్ధతిలోనే ప్లే డే లు, పీహెచ్డీ, ఓ టి లు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ రావు, సహాయ బ్రాంచ్ కార్యదర్శి గట్టయ్య, వైస్ ప్రెసిడెంట్ కతర్ల రాములు, ఆఫీస్ బేరర్ సందేబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు,గుమ్మడి వీరయ్య, ఏరియా వర్క్ షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్ కమల్ , ఆర్ సీ హెచ్ పీ సహాయ కార్యదర్శి సురేందర్,జీకే ఓసి పిట్ కార్యదర్శి ఏం ఆర్ కే ప్రసాద్, మెంగెన్ రవి,సీనియర్ నాయకులు బండారి మల్లయ్య, మండల రాజేశ్వరరావు, పీవీకే అసిస్టెంట్ పిట్ కార్యదర్శి పవన్, భుక్య రమేష్,కర్రు రమేష్,గంగారాం, సుమన్,తిరుపతి, కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటుపరం చేస్తే ప్రతిఘటన తప్పదు







- పనిభద్రత, కనీస వేతనాలకోసం సమిష్టిగా పోరాడుదాం
- వేతనపెంపు హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలి
- మధ్యాహ్న భోజన యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- ఉత్సాహంగా మిడ్డే మీల్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా 3వ మహాసభ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/13 సెప్టెంబర్/ అక్షరం న్యూస్: మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే ప్రతిఘటన ఉద్యమాలు తప్పవని ఏఐటీయూసీ అనుబంధ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా హెచ్చరించారు. యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభ సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో శనివారం జరిగింది. మహాసభకు ముఖ్య అతిధులుగా హాజరైన నాయకులు మాట్లాడుతూ పేద విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రారంభించిన మధ్యాహ్నభోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే లక్ష్యం నెరవేరదనే ఉద్దేశంతో గౌరవ సుప్రీం కోర్టు ప్రైవేటుకు నిరాకరిస్తూ గైడ్లైన్స్ విడుదల చేసిందని దీన్ని రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా పాటించి సెంట్రలైజ్డ్ కిచెన్ విధాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న కార్మికులకు రూ. 10వేల గౌరవ వేతనం ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లు కావస్తున్నా ఆ హామీని అమలుచేయకుండా కార్మికులను మోసం చేస్తోందని, వేతన పెంపు హామీని నిలబెట్టుకొని తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఈ పథకం లక్ష్యం నెరవేరాలంటే స్లాబ్ రేటు రూ. 25లకు నిర్ణయించి విడుదల చేయాలని, సాధ్యంకాని పక్షంలో నిత్యావసరాలు, కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పనిభద్రత కల్పించేందుకు గుర్తింపు కార్డులతోపాటు, తహసీల్దార్ల ద్వారా ప్రొసీడింగ్ అర్డర్లు ఇచ్చి డ్రస్ కోడ్ అమలు చేయాలని కోరారు. ఏ సంస్థలో లేని విధంగా ప్రభుత్వం ఏడాదికి 10 నెలల వేతనం మాత్రమే చెల్లించి చేతులు దులుపుకుంటోందని, ఏది సరైంది కాదని, తొమ్మిది, పదో తరగతి విద్యార్థులను పరిగణలోకి తీసుకొని పూర్తి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జమలయ్య, నరాటి ప్రసాద్ మాట్లాడుతూ వంట కార్మికులను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ప్రమాద భీమా, టర్మినల్ బెనిఫిట్ అమలు చేయాలని కార్మికులు, కార్మిక సంఘాలు చేస్తున్న డిమాండ్ న్యాయమైందని ఆ దిశగా ప్రభుత్వం చర్యలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పక్షాన నిలబడి వారి హక్కుల సాధన, పరిరక్షణకోసం నిలబడి పోరాడేది ఏఐటీయూసీనేనని, ఏఐటీయూసీ పక్షాన చేరి కార్మికోధమాలకు మరింత బలాన్ని అందించాలని పిలుపునిచ్చారు. మహాసభలో మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, వేర్పుల మల్లికార్జున్, నిమ్మటూరి రామకృష్ణ, సత్తెనపల్లి విజయలక్ష్మి, దాసుల పుష్పవతి, ఎన్ ప్రభావతి, పైడిపల్లి లక్ష్మి, షహీన్, మంగ, నర్సమ్మ, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.






## న్యూరాలజీ లో గోల్డ్ మెడల్ అందుకున్న డాక్టర్ కి ఘన సన్మానం చేసిన అమృత హాస్పిటల్స్ సిబ్బంది...



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 13/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణంలోని అమృత న్యూరో హాస్పిటల్ లో న్యూరో ఫిజీషియన్ గా పనిచేస్తున్న డాక్టర్ కందికొండ రాజేందర్ న్యూరాలజీ విభాగంలో గోల్డ్ మెడల్ అందుకున్నారు. అమృత విశ్వవిద్యాపీఠం నుంచి ఈ గోల్డ్ మెడల్ దక్కింది. ఈ సందర్భంగా అమృత హాస్పిటల్ సిబ్బంది ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ కు దీటుగా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలకు సేవలు అందిస్తూ తన పర్యవేక్షణలో పనిచేస్తున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎన్సిఎస్ఈఈజి టెక్నీషియన్ పుల్లూరి ప్రశాంత్, ల్యాబ్ టెక్నీషియన్ అఖిల్,శ్రావణి ఎక్స్ రే టెక్నీషియన్ పృథ్వి ఫార్మసిస్ట్ రాజు రిసెప్షనిస్ట్ పవిత్ర డే కేర్ సిబ్బంది వెంకటేష్,సుప్రతిక, శ్రావణి, పూజ, అంజలి,సాయి,భవాని,పిఆర్వోలు శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి కృష్ణయ్య

### ఘనంగా ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంగిలే రామారావు



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 13/అక్షరం న్యూస్:

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, అనునిత్యం బీసీల కోసం పోరాడే వ్యక్తి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంగిలే రామారావు అన్నారు. బీసీ సంఘం నాయకులు ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలను రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక డీసీఎంఎస్ కాంప్లెక్స్ లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ బీసీల సంక్షేమ సారధి ,అహర్నిశలు పోరాడే వ్యక్తి ఆర్ కృష్ణయ్య ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఇంకా మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని అన్నారు. అనునిత్యం ప్రజా సేవలో ఉండాలని ఇంకా ఉన్నతమైన పదవులు అధిరోహించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు .ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పొనగంటి. సురేష్ (జెమిని) సలీం ,రమేష్ , వెంకటేష్ ,మహేందర్, రాజు, లింగయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు .

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కి రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలి.

- కళాశాల బంద్ కి మద్దతు తెలిపిన యాజమాన్యాలు
- ఈనెల 18 లోగా బకాయిలు చెల్లించాలి.




కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్13/అక్షరం న్యూస్:

జమ్మికుంటలోని న్యూ మిలీనియం స్కూలు లో ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల యాజమాన్యాల సమావేశం నిర్వహించారు.. కొన్ని సంవత్సరాలుగా ఈ స్కూళ్లకు విద్యార్థుల కు రావాల్సిన బకాయిలు పెండింగ్ లో ఉన్న అంశంపై సమావేశం ఏర్పాటు చేశారు. ఇంటర్ మీడియట్, డిగ్రీ కళాశాలల యాజమాన్యాల వలె స్కూళ్లు సహాయ నిరాకరణ బాటలో పయనించాలని నిర్ణయించారు. సుమారు యాభై స్కూళ్ల యాజమాన్యాల పాల్గొన్న ఈ సమావేశంలో పాల్గొన్న యాదగిరి శేఖర్ రావు హాజరై రెండు రోజుల్లో కార్యాచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు.. పాఠశాల దసరా సెలవుల తర్వాత పునః ప్రారంభం కష్టతరం అవుతుందని అన్నారు. బాస్ స్కీమ్ పిల్లల తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తుకు నీలు నీడలు కమ్ముకున్నాయని అన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా సంబంధిత అధికారులు, మంత్రులు ప్రజా ప్రతినిధులు వెళ్లి పాఠశాలలకు రావాల్సిన బకాయిలు చెల్లించే విధంగా ప్రయత్నం చేయాలని సూచించారు.. పాఠశాలలు తిరిగి పునః ప్రారంభం చేయలేని పరిస్థితి ఉందని ఈ నెల 18 తేదీ లోపు బకాయిలు చెల్లించని పక్షంలో తదుపరి కార్యాచరణను విడుదల చేస్తామని అన్నారు. వృత్తి విద్యా కళాశాలలు, జూనియర్ డిగ్రీ కళాశాలలు వారి కార్యాచరణకు మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రవేట్ స్కూళ్ల యాజమాన్యాల సంఘం పూర్వ అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కోరం సంజీవ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముసిపట్ల తిరుపతి రెడ్డి , జమ్మికుంట పట్టణ అధ్యక్షులు డాక్టర్ పుల్లూరి సంపత్ రావు, లక్ష్మారెడ్డి, శ్రీనివార్ రెడ్డి కరీంనగర్, వరంగల్ జిల్లాల స్కూళ్ళ యాజమాన్యాలు పాల్గొన్నారు.

# దేశానికి మణిహారం మణిపూర్




- మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేస్తాం
- రూ.7 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- మణిపూర్ అల్లర్ల బాధితులకు పరామర్శ
- శాంతియుతవాతవరణంతోనే అభివృద్ధి సాధ్యం
- రెండేళ్ల తరవాత మణిపూర్‌లో పర్యటించిన ప్రధాని మోడీ
- మోడీ రాకతో భారీగా భద్రతా ఏర్పాట్లు

ఇంఫాల్,సెప్టెంబరు13అక్షరం న్యూస్:
మణిపూర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని, మణిపూర్ దేశానికి ప్రకృతి ఇచ్చిన బహుమతి అని ప్రధాని మోడీ కొనియాడారు. మణిపూర్ ను వేగంగా ప్రగతి పథంలో పయనింపజేస్తాం అని మణిపూర్ కోసం రూ.7 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని, రైలు, రోడ్డు మార్గాల కోసం మణిపూర్ కు నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల హెలికాప్టర్ లో రావడం సాధ్యపడలేదని నరేంద్ర మోడీ తెలిపారు. రోడ్డు మార్గంలో మణిపూర్ కు వచ్చానని అన్నారు. చాలాకాం తరవాత మణిపూర్ లో మోడీ పర్యటించారు. మణిపూర్ లో అల్లర్ల బాధితులను పరామర్శించారు. ఇంపాల్, చురాచంద్ పుర్ లో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మణిపూర్ లో అల్లర్ల బాధిత కుటుంబాల చిన్నారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మణిపూర్ బహిరంగ సభలో మాట్లాడారు. రోడ్డు మార్గంలో వచ్చేటప్పుడు తనకు తమరు పలికిన స్వాగతం మర్చిపోలేనని, మువ్వెన్నల జెండాలు చేతబట్టి తనకు ఘనంగా స్వాగతం పలికారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రూ. 8 వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మణిపూర్ లో రైల్ కనెక్టివిటీ- భారీగా పెంచుతున్నామని మోడి పేర్కొన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతుందని చెప్పారు. ప్రస్తుతం మణిపూర్ చేపడుతున్న ప్రాజెక్టులతో మౌలిక సదుపాయాలు, వైద్యసేవలు మెరుగవుతాయని, ఈశాన్య రాష్ట్రాల్లోదశాబ్దాలుగా అనేక వివాదాలు, ఉద్యమాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొంటోందని, శాంతి స్థాపన ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. శాంతి స్థాపన ద్వారా తమ భావితరాల భవిష్యత్తు బావుంటుదని, మణిపూర్ ప్రజల వెంట భారత ప్రభుత్వం ఉందని మోడి స్పష్టం చేశారు. జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పూర్ జిల్లాకు చేరుకున్నారు. అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా.. రెండేళ్ల తర్వాత మోడీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. శరణార్థి శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఓ చిన్నారి కానుకగా ఇచ్చింది. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని వారికి హామీ ఇచ్చారు. తర్వాత స్థానికంగా ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. 'మణిపూర్ ప్రకృతి ప్రసాదించిన కానుక. ఈ రాష్ట్ర ప్రజలకు తలవంచి నమస్కరిస్తున్నాను. ఇది సాహసవంతులు పుట్టిన నేల. మణిపూర్ లో కొండలు చాలా అందంగా ఉన్నాయి. పేరులో ఉన్న మణికి అర్థం.. ఈశాన్య రత్నమని. ఈ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువస్తాం. ఇలాంటి అందమైన ప్రాంతంలో హింస చెలరేగింది. కొత్త ఉషస్సు ప్రారంభం కానుంది. ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారు. శాంతి చర్చలు మొదలయ్యాయి. నేను మీతో ఉన్నాను. కేంద్రం మీ వెంటే ఉంటు-ందని హామీ ఇస్తున్నాను. ఈ రాష్ట్రం శాంతికి చిహ్నంగా మారాలని కోరుకుంటున్నాను అని మోదీ అన్నారు. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా సభకు వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.



మెయిటీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న ప్రతిపాదనపై వచ్చిన వ్యతిరేకత 2023లో మణిపూర్‌ను హింసాత్మకంగా మార్చిన సంగతి తెలిసిందే. వారికి రిజర్వేషన్లు ఇవ్వొద్దని ఆదివాసీ తెగలు డిమాండ్ చేశాయి. మెయిటీ-లకు రిజర్వేషన్లు దక్కితే వారు తమ అటవీ ప్రాంతాల్లో ఆవాసాలు ఏర్పాటు- చేసుకోవడంతో పాటు- తమకు రావాల్సిన ఉద్యోగాల్లో వాటా తగ్గిపోతుందని వారు ఆందోళన చెందారు. ఆ నిరసనలకు చురాచంద్‌పూర్ కేంద్రమైంది. రాష్ట్రంలోని పలు అటవీ ప్రాంతాలను రిజర్వ్ ప్రాంతాలుగా ప్రకటించడంతో కొండలపై నివాసమున్నవారు ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీసం పునరావాసం కల్పించ కుండా తమను తరలించడంపై నిరసన వ్యక్తంచేశారు. దీనికితోడు రిజర్వేషన్ల అంశం తెర పైకి రావడంతో నిరసనలు ఘర్షణ రూపం దాల్చాయి. ఆ క్రమంలో అమానవీయ ఘటనలు చోటుచేసుకున్నాయి. మణిపూర్‌లో చెలరేగిన అల్లర్లలో 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా కొన్ని వేల మంది నిరాశ్రయులయ్యారు. పలువురి ఆస్తులు ధ్వంసమయ్యాయి. ఈ హింసపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న బీరెన్‌సింగ్ ఈ ఏడాది తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత శనివారం వెళ్లారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపూర్ ప్రభుత్వం కట్టు-దిట్టమైన భద్రతా ఏర్పాట్లు-చేసింది. మిజోరం, మణిపూర్, అస్సాం, పశ్చిమ బెంగాల్, బిహార్‌లలో మోదీ పర్యటన సాగనుంది.

# జిఎస్టీ సంస్కరణలతో ఔషధాల ధరలు తగ్గింపు

**క్యాన్సర్ మందుల ధరలు తగ్గుదలతో ఊరట**

**కార్లు, బైకుల ధరలు కూడా తగ్గిస్తూ ప్రకటనలు**

**22 తరవాత సిమెంట్,నిర్మాణ సామాగ్రి ధరలు తగ్గుదల**

**భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధిని సాధించిందన్న ప్రధాని మోడీ**



న్యూఢిల్లీ,సెప్టెంబరు13 తమ ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ సవరణలతో క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల మందుల ధరలు తగ్గుతాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కార్లు, బైక్‌లను తయారుచేసే అనేక కంపెనీలు ఇప్పటికే ధరలను తగ్గించాయని.. సెప్టెంబర్ 22 తర్వాత సిమెంట్ నిర్మాణ సామగ్రి కూడా చౌకగా మారతాయని ప్రధాని తెలిపారు. వివిధ హోటళ్లపై జీఎస్టీని 5 శాతం తగ్గించడం వల్ల పర్యాటకులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈవిధంగా దేశంలోని అనేక కుటుంబాలపై భారం తగ్గించామంటూ వ్యాఖ్యానించారు. 2025-26 మొదటి త్రైమాసికంలో భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధిని సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థికవ్యవస్థగా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశం చేసే ఎగుమతుల్లో వృద్ధిని సాధించగలిగామన్నారు. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించారని ప్రధాని మండిపడ్డారు. 2014కి ముందు టూత్‌పేస్ట్, సబ్బు, నూనె వంటి రోజువారీ నిత్యావసర వస్తువులకు కూడా 27 శాతం పన్ను విధించేవారు. నేడు వీటిపై కేవలం 5శాతం జీఎస్టీ మాత్రమే వర్తిస్తుంది. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించడం వల్ల సాధారణ కుటుంబాలకు ఆరోగ్య సంరక్షణ చాలా ఖరీదైనదిగా మారిందని అన్నారు. మన ఆర్థికవ్యవస్థ తయారీ రంగం వృద్ధి మన జాతీయ భద్రతకు చాలా ముఖ్యమైనదన్నారు. ప్రజల సాధికారత ద్వారానే భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంద న్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో.. ఉగ్రవాదాన్ని పెంచి, పోషిస్తున్న వారికి భారత సైన్యం ఎలా బుద్ధి చెప్పిందో ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రపంచం మొత్తం చూసిందని ప్రధాని మోదీ అన్నారు. మన సాయుధ దళాలు చూపిన తెగువకు దేశం మొత్తం గర్వపడిందన్నారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ ఆయుధాలే మన దేశాన్ని రక్షించడంలో ముఖ్య పాత్ర పోషించాయన్నారు. మణిపూర్‌లో జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి ఆ రాష్ట్రంలో నేడు పర్యటించనున్నారు. దీనికి ముందు మిజోరంలో పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. బైరాబి-సైరాంగ్ రైల్వేలైన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మిజోరం నుంచి చురాచంద్‌పూర్ చేరుకుంటారు.

## వైసిపి సీనియర్ నేత తోపుదుర్తి భాస్కర్ రెడ్డి హఠాన్మరణం

అనంతపురం,సెప్టెంబరు13అక్షరం న్యూస్:
వైసీపీ సీనియర్ నాయకుడు తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి(70) మృతి చెందారు. ఆత్మకూరు మండలం తోపుదుర్తిలోని పొలంలో పనులు చేయిస్తుండగా ఈ సంఘటన చోటు-చేసుకుంది. ఫోన్‌లో మాట్లాడుతున్న సమయంలో ఛాతిలో నొప్పి రావడంతో కింద పడిపోయారు. వెంటనే ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి సీపీఆర్ చేసినా ఫలితం లేకపోయింది. భాస్కర్‌రెడ్డి సుదీర్ఘ కాలం కాంగ్రెస్ ఆత్మకూరు మండల ఎంపీపీగా పనిచేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి సతీమణి తోపుదుర్తి కవిత జడ్పీ చైర్‌పర్సన్‌గా పనిచేశారు. వైపీసీ ఆవిర్భావం తర్వాత తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి దంపతులు ఆ పార్టీలో చేరారు. భాస్కర్‌రెడ్డి మృతదేహాన్ని నగరంలోని రామచంద్రనగర్‌లోని ఆయన స్వగృహానికి తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి నివాళి అర్పించారు. భాస్కర్‌రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని కన్నీటి పర్యంతమయ్యారు. జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎంపీ రంగయ్య, గంగుల భానుమతి, మధుసూదన్‌రెడ్డి తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. భాస్కర్‌రెడ్డికి కుమార్తె, కుమారుడు ఉన్నారు.

## గ్రూప్-1పై అప్పీల్‌కు వెళ్లాలనుకోవడం దుర్మార్గం: హరీష్ రావు

హైదరాబాద్,సెప్టెంబరు13అక్షరం న్యూస్: గ్రూప్-1 పరీక్షలపై హైకోర్టు తీర్పును సుప్రీంలో సవాల్ చేయాలనుకోవడం దుర్మార్గమని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. పోస్టులకు మంత్రులు, అధికారులు రూ. లక్షలు లంచం అడిగారని చెబుతున్నారని బిఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. గ్రూప్-1 పోస్టులకు రూ. లక్షల లంచం తీసుకున్నట్లు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హైకోర్టు తీర్పుపై అప్పీల్ కు వెళ్లాలనుకోవడం సిగ్గు చేటు- అని తప్పుదిద్దుకోకుండా అప్పీల్ కి వెళ్లాలనుకోవడం సరికాదని విమర్శించారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారని మండిపడ్డారు. నిరుద్యోగుల పక్షాన బిఆర్ఎస్ పోరాటం చేస్తుందని, అసెంబ్లీలో నిలదీసి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హరీష్ రావు హామీ ఇచ్చారు.

## వనదుర్గ ఆలయానికి వరదపోటు

**మరోమారు ఆలయం మూసివేత**

మెదక్,సెప్టెంబరు13 అక్షరం న్యూస్:: జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గమ్మ ఆలయం వద్ద వరద ప్రవాహం మరోసారి పెరిగింది. జిల్లాలో కురిసిన భారీ వర్షానికి మంజీరానదిలో వరద ఉధృతి పెరిగింది. గర్భగుడి ముందు నుంచి వరద ప్రవహిస్తున్నది. దీంతో ఆలయాన్ని మరోసారి అధికారులు మూసివేశారు. ఇటీవలే కురిసిన వర్షాలకు దాదాపు నెల రోజులుగా మూతపడిన ఈ ఆలయం మూడ్రోజుల క్రితమే అమ్మవారి మూలవిరాట్ దర్శనాలు పునః ప్రారంభమయ్యాయి. ఇంతలోనే మరోసారి వరద పెరగడంతో ఆలయాన్ని మూసివేయాల్సి వచ్చింది. శనివారం తెల్లవారుజామున అర్చకులు అమ్మవారికి అభిషేకం చేపట్టి సహస్రనామార్చన, కుంకుమార్చన అనంతరం ఆలయాన్ని మూసివేశారు. దుర్గామాతకు రాజగోపురంలో పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు రాకుండా కట్టడి విధించారు.

## దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకం

**యువత ఇందులో భాగస్వామ్యం కావాలి**

**మిజోరంలో రూ.9వేల కోట్లతో పలు అభివృద్ధి పనులు**

**ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ**

గ్యాంగ్‌టక్,సెప్టెంబరు13అక్షరం న్యూస్: దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకమని ప్రధాని మోడీ తెలిపారు. కొండమార్గంలో రైలు మార్గం కష్టతరంలో కూడుకున్నదని, సవాల్‌తో కూడిన నిర్మాణాలు అద్భుతమని కొనియాడారు. మిజోరంలో రూ.9 వేల కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోడీ శ్రీకారం చుట్టారు. వర్చువల్‌గా అభివృద్ధి పనులను పిఎం మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఈ రైల్వే లైన్లు భారతీయ రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానమవుతాయని, పర్యాటక రంగంతో ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని తెలియజేశారు. ఏ రాష్ట్రాభివృద్ధికైనా రోడ్డు, రైల్వే, పోరు కనెక్టివిటీ- ముఖ్యమని స్పష్టం చేశారు. మిజోరం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, వేగవంతమైన దేశాభివృద్ధిలో మిజోరం యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మిజోరంలో రవాణా సౌకర్యాలు పెంచామని, నూతన రైళ్ల ప్రారంభోత్సవంతో రవాణా సౌకర్యాలు మెరుగుపడుతాయని మోడీ వివరించారు. కష్టతరమైన కొండ ప్రాంతాల్లో రైల్వే సౌకర్యం సంతోషకరమైన విషయమన్నారు. ఇంజినీర్ల నైపుణ్యం, కార్మికుల స్ఫూర్తి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిందని ప్రశంసించారు. కఠినమైన భూభాగంతో అనేక సవాళ్లను అధిగమించి నిర్మాణం పూర్తి చేశారని మోడీ కొనియాడారు.

## రేణు అగర్వాల్ హత్య కేసులో పురోగతి

**ఇద్దను నిందితులను పట్టుకున్న పోలీసులు**

**పనికి పెట్టుకునే ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్న కమిషనర్**

హైదరాబాద్,సెప్టెంబర్13అక్షరం న్యూస్: నగరంలో సంచలనం సృష్టించిన కూకట్‌పల్లిలో రేణు అగర్వాల్ హత్య కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు- పోలీసులు తెలిపారు. నిందితులను రాంచీలో పట్టుకున్నట్లు-వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి మీడియాకు వివరించారు. హత్య అనంతరం నిందితులు క్యాబ్‌లో రాంచీకి పరారైనట్లు చెప్పారు. హఫీజ్‌పేట నుంచి సికింద్రాబాద్ వెళ్లి అక్కడి నుంచి రైలులో రాంచీకి వెళ్దామనుకున్నారనీ.. అయితే అక్కడ పోలీసుల కదిలికలు చూసి క్యాబ్ తీసుకుని పరారయ్యారని వివరించారు. ఈ హత్యక్రమంలో సిపి పలు సూచనలు చేశారు. ఇంట్లో ఎవరినైనా ఇంట్లో పనికి పెట్టుకునే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీపీ సూచించారు. వారి నేపథ్యం గురించి ఆరా తీయాలని పేర్కొన్నారు. మొత్తం 7 తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లారని చెప్పారు. రోల్డ్ గోల్డ్ నగలు చూసి ఇంట్లో భారీగా బంగారం ఉందని నిందితులు భావించారని తెలిపారు. కూకట్‌పల్లిలో రేణు అగర్వాల్ దారుణ హత్యకు గురయ్యారు. ఇంట్లో వంట మనిషిగా పనిచేస్తున్న యువకుడు.. మరొకరు కలిసి ఆమెను చేతులు, కాళ్లు తాళ్లతో కట్టేసి.. చిత్రహింసలు పెడుతూ.. తలపై కుక్కర్‌తో కొట్టి హత్య చేశారు. నగదు, బంగారం దోచుకెళ్లారు. హత్య చేశాక.. అదే ఇంట్లో తాపీగా స్నానం చేసి.. యజమానికి చెందిన ద్విచక్ర వాహనంపైనే పరారయ్యారు. కూకట్‌పల్లిలోని స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీలో బుధవారం సాయంత్రం ఈ దారుణం చోటుచేసుకుంది. దీనిని సవాల్‌గా తీసుకున్న పోలీసులు నిందితులను పట్టుకున్నారు.

# మిరాయ్ తొలిరోజు 27 కోట్లు వసూలు

**చిత్ర విజయంతో...హీరో తేజ సజ్జా ఆనందం**



యంగ్ హీరో తేజ సజ్జా , మంచు మనోజ్ కీలక పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'మిరాయ్'. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా వాటిని అందుకోవడంలో విజయం సాధించింది. తాజాగా నిర్మాణసంస్థ అధికారికంగా దీని వసూళ్లను వెల్లడించింది.తొలిరోజు ప్రపంచవ్యాప్తంగా రూ.27.20 కోట్లు- వసూలుచేసినట్లు- తెలిపింది. దీనిపై హీరో తేజ సజ్జా స్పందిస్తూ.. 'మీ ప్రేమకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఇదే చరిత్ర, ఇదే భవిష్యత్తు, ఇదే మిరాయ్' అని ఆనందం వ్యక్తంచేశారు. దేశవ్యాప్తంగానే కాకుండా ఓవర్సీస్‌లోనూ 'మిరాయ్'కు మంచి స్పందన లభిస్తోంది. మొదటిరోజు విదేశాల్లో రూ.7లక్షల డాలర్లు వసూలుచేసినట్లు- నిర్మాణ సంస్థ పేర్కొంది. దీని వీఎఫ్ఎక్స్ వర్క్‌పై నెట్టింట ప్రశంసలు వస్తున్నాయి. ప్రముఖులు కూడా దీనిపై పోస్ట్ పెడుతున్నారు. దీనిపై నిర్మాత విశ్వప్రసాద్ ఆనందం వ్యక్తంచేశారు. ఎంతో అద్భుతంగా దీన్ని తీర్చిదిద్దారని.. ఫ్రేమ్ టూ ఫ్రేమ్ చెక్ చేసినా బ్లర్ లేకుండా స్పష్టంగా కనిపిస్తున్నాయని సోషల్ మీడియా వేదికగా వీఎఫ్ఎక్స్ టీమ్‌ను ప్రశంసించారు.

'హను-మాన్'తో భారీ విజయాన్ని అందుకున్న తేజ ఆ చిత్రం తర్వాత ఎన్ని ఆఫర్లు వచ్చినప్పటికీ 'మిరాయ్' కోసం వాటన్నిటినీ వదులుకున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో వచ్చిన ఈ ఫాంటసీ అడ్వెంచర్‌లో ఈ హీరో సూపర్ యోధాగా కనిపించి మెప్పిస్తున్నారు. మహావీర్ లామా పాత్రలో మంచు మనోజ్ కూడా ఆకట్టుకుంటున్నారు. ఒక మామూలు కుర్రాడు తన ధర్మాన్ని తెలుసుకొని, ఒక పెద్ద ఆపదని ఆపడానికి ఎంత దూరం వెళ్తాడు? తన తల్లి ఆశయం కోసం ఏం చేశాడు? ఇతిహాసాల్లో ఉన్న సమాధానం కోసం అతడు చేసే ప్రయాణం ఏంటి అనే కథాంశంతో మిరాయ్ రూపొందింది.

## రెండో బేబీ కోసం ప్లాన్ చేస్తున్నాం

**రామ్‌చరణ్- ఉపాసన దంపతులు వెల్లడి**



టాలీవుడ్‌లో రామ్‌చరణ్-ఉపాసన దంపతులు ఎప్పుడూ అందరి దృష్టిని ఆకర్షిస్తూనే ఉంటారు. మొదట్లో ఉపాసనపై విమర్శలు వచ్చినప్పటికీ, ఇప్పుడు ఆమెపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈ ఏడాది వీరిద్దరూ మెగా అభిమానులకు శుభవార్త అందించారు. పెళ్ళైన 11 ఏళ్ల తర్వాత ఉపాసన తల్లిగా మారారు. వీరికి పాప పుట్టగా, ఆ చిన్నారికి క్లీంకారా అని పేరు పెట్టారు. పాప పుట్టిన తర్వాత మెగా కుటుంబంలో ఆనందం అంబరాన్ని తాకింది. అయితే ఇప్పటి వరకు ఆ చిన్నారిని ప్రపంచానికి చూపించలేదు. అందుకే అభిమానులు కూడా ఆమెను చూడడానికి ఆతృతగా ఎదురు చూస్తు న్నారు. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఉపాసన మాట్లాడుతూ.. రెండో సంతానంపై స్పందించారు.. మొదటి బిడ్డ విషయంలో ఆలస్యం చేశాం. నేను పదేళ్ల తర్వాత తల్లిని అయ్యాను. ఆ సమయంలో విమర్శలు, ఒత్తిడి ఎదురైనా పట్టించుకోలేదు. కానీ రెండో బిడ్డ విషయంలో అలాంటి తప్పు చేయదలచుకోవడం లేదు. సెకండ్ చైల్డ్ కోసం నేను సిద్ధంగా ఉన్నాను అని చెప్పింది. అంతే కాదు రామ్‌చరణ్-ఉపాసన దంపతులు కుటుంబ విషయాలతో పాటు- వ్యాపార రంగంలో కూడా ముందుకు సాగుతున్నారు. నిర్మాతగా ఇప్పటికే విజయాలు అందుకున్న రామ్‌చరణ్, ఇప్పుడు థియేటర్ బిజినెస్లోకి అడుగు పెట్టాలని నిర్ణయించుకున్నారు. హైదరాబాద్‌లో లగ్జరీ మల్టీప్లెక్స్‌ను నిర్మించే ప్రాజెక్ట్‌కు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మల్టీప్లెక్స్ నిర్వహణ బాధ్యతలను ఉపాసన తీసుకోబోతున్నట్లు- తెలుస్తోంది. అపోలో గ్రూప్స్‌తో కలిసి పలు విజయవంతమైన వ్యాపారాలు నడిపిన అనుభవం ఉన్నందున, ఈ ప్రాజెక్టు కూడా ఆమె చేతుల్లో విజయవంతమవుతుందని భావిస్తు న్నారు. మెగాస్టార్ చిరంజీవి కూడా ఈ నిర్ణయానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు- సమాచారం. మొత్తానికి మెగా అభిమానులకు ఇది నిజంగా గుడ్ న్యూస్.

# ఆసియా కప్‌లో పాకిస్తాన్‌పై తొలిసారి ఆడనున్న ఐదుగురు భారత ఆటగాళ్లు?



ఆపరేషన్ సిందూర్ తర్వాత, పాకిస్తాన్‌తో భారతదేశం పాల్గొనడంపై సందేహాలు తలెత్తడంతో, ఆసియా కప్ 2025 అనిశ్చితిని ఎదుర్కొంది. చివరికి, భారత ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది, సెప్టెంబర్ 14న దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో అభిమానులు ఈ పోరును చూడబోతున్నారు. ఈ మ్యాచ్ కోసం ఇంకా టీమ్ ఇండియాను ప్రకటించలేదు. భారత జట్టులో ఐదుగురు ఆటగాళ్లు ఉన్నారు, వీరు పాకిస్తాన్‌తో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. సెప్టెంబర్ 14న జరిగే మ్యాచ్‌లో ఈ ఆటగాళ్లకు పాకిస్తాన్‌తో ఆడే అవకాశం లభించవచ్చు. భారత్, పాకిస్తాన్ మధ్య 2012-13 నుంచి ఎలాంటి ద్వైపాక్షిక సిరీస్ జరగలేదు. ఈ రెండు జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్‌లు అంతర్జాతీయ, ఆసియా ఈవెంట్స్‌లో మాత్రమే జరుగుతాయి. దీని కారణంగా, భారత జట్టులో చేరిన యువ ఆటగాళ్లు ఇప్పటివరకు పాకిస్తాన్‌తో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఈ ఆటగాళ్లలో భారత ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మ, వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ సంజు శాంసన్, జితేశ్ శర్మ పేర్లు ఉన్నాయి. వీరితో పాటు తిలక్ వర్మ, రింకు సింగ్ కూడా పాకిస్తాన్‌తో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. భారతదేశానికి చెందిన ఈ ఐదుగురు ఆటగాళ్లలో ముగ్గురికి ఆసియా కప్ మొదటి మ్యాచ్‌లో అవకాశం లభించింది. అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సంజు శాంసన్ యూఏఈతో జరిగిన ప్లేయింగ్ ఎలెవన్ జట్టులో ఉన్నారు. ఒకవేళ టీమ్ ఇండియా పాకిస్తాన్‌తో జరిగే ప్లేయింగ్ ఎలెవన్ జట్టులో ఎలాంటి మార్పులు చేయకపోతే, ఈ ఆటగాళ్లు పాకిస్తాన్‌తో తమ కెరీర్‌లో తొలి మ్యాచ్ ఆడతారు. అదే సమయంలో రింకు సింగ్, జితేశ్ శర్మలు వేచి చూడాల్సి ఉంటుంది. పాకిస్తాన్‌తో జరిగే మ్యాచ్‌లో భారత్ ప్లేయింగ్ ఎలెవన్‌ను సెప్టెంబర్ 14న మ్యాచ్‌కు ముందే ప్రకటించవచ్చు. ఆసియా కప్ 2025 టీ20 ఫార్మాట్‌లో జరుగుతోంది. అదే సమయంలో భారత జట్టులో శుభ్‌మన్ గిల్, కుల్దీప్ యాదవ్ ఇద్దరు ఆటగాళ్లు ఉన్నారు, వీరు పాకిస్తాన్‌తో %ాణ×% మ్యాచ్‌లు ఆడారు, కానీ టీ20లో ఇంతకు ముందు పాకిస్తాన్‌తో ఎప్పుడూ ఆడలేదు. సెప్టెంబర్ 14న గిల్, కుల్దీప్ పాకిస్తాన్‌తో తొలి టీ20 మ్యాచ్ ఆడవచ్చు. భారత స్పిన్నర్లు, ముఖ్యంగా కుల్దీప్ యాదవ్ , వరుణ్ చక్రవర్తి పాకిస్తాన్ మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌కు ఇబ్బంది పెడతారని వసీం అక్రమ్ హెచ్చరిస్తున్నారు. "పాకిస్తాన్ మిడిల్-ఆర్డర్ బ్యాటింగ్ భారత స్పిన్నర్లతో ఇబ్బంది పడుతుంది. జస్ప్రీత్ బుమ్రాను భయంకరంగా కనిపించవచ్చు కానీ, కానీ వరుణ్, కుల్దీప్ వంటి వారు బ్యాటర్లను ఇబ్బంది పెట్టవచ్చు. బంతి పిచ్ అయిన తర్వాత ఒక బ్యాటర్ బంతిని రీడ్ చేస్తున్నాడంటే ఏమి జరుగుతుందో తెలియదని అర్థం" అని చెప్పారు. పాకిస్తాన్ లాగానే భారతదేశం కూడా 2025 ఆసియా కప్‌లో ఒకే ఒక్క మ్యాచ్ ఆడినప్పటికీ, ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌కు కుల్దీప్ యాదవ్ ఎంత ఇబ్బందికరంగా ఉంటాడో చూపించడానికి ఇది సరిపోతుంది.భారత 11 ఇదే కావచ్చు: అభిషేక్ శర్మ - ఓపెనర్, శుభ్‌మన్ గిల్ - ఓపెనర్, తిలక్ వర్మ - బ్యాటర్, సూర్యకుమార్ యాదవ్ - బ్యాటర్, సంజు సామ్సన్ - కీపర్-బ్యాటర్, హార్దిక్ పాండ్యా - ఆల్ రౌండర్, శివమ్ దూబ్టే - ఆల్ రౌండర్, అక్షర్ పటేల్ - స్పిన్నర్, వరుణ్ చక్రవర్తి - స్పిన్నర్, కుల్దీప్ యాదవ్ - స్పిన్నర్ , జస్ప్రీత్ బుమ్రా - పేసర్.బెంచ్: అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, రింకు సింగ్, జితేష్ శర్మ.

# కరీంనగర్ లో ఈ నెల 14 న జరుగబోవు బీసీ మేధావుల సమావేశాన్ని జయప్రదం చేయండి

**బీసీల జపం చేస్తున్న అగ్రవర్ణ రాజకీయ పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దు.**

**సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు.జక్కే వీరస్వామిగౌడ్ పిలుపు**



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 13/అక్షరం న్యూస్:

ఈ నెల 14 వ తేదీన కరీంనగర్ లోని పద్మశాలి భవన్ లో బీసీ ఇ%శీ%టలక్చువల్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో జరుగబోవు బీసీ మేధావుల సభను విజయవంతం చేయాలని సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ పిలుపునిచ్చారు.జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతు ఇప్పుడున్న ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు అధికారం కోసం కొంగ జపాలు చేస్తున్నాయని ఈ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో అన్యాయం చేసిన పార్టీలే అని వీరస్వామిగౌడ్ మండి పడ్డారు.బీసీ మేధావులైన రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ అలాగే ఇంకా చాలా మంది బీసీ మేధావులు కరీంనగర్ ఉమ్మడి జిల్లా బిసి ఐఎఫ్ ఆధ్వర్యంలో జరగనున్న సమావేశానికి హాజరై రిజర్వేషన్ల సాధన ప్రభుత్వ పాలనలో బీసీల వాట అనే అంశం పై దశ నిర్దేశం చేయనున్నారని ఈ యొక్క సభకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని బీసీ కుల సంఘాలు ముఖ్య%శీ%గా హుజురాబాద్ నియోజికవర్గం లోని యువత విద్యార్థి నాయకులు బీసీ సోదర సోదరీమణులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బీసీలలో ఉన్న కొందరు నాయకులు ఈ అగ్రవర్ణ పార్టీలకు వాళ్ళ స్వార్థం కొరకు ఎన్నికలు రాగానే చెంచాలుగా మారి మొత్తం బీసీ సమాజాన్ని తాకట్టు పెట్టి పబ్బం గడుపుతుంటారని అలాంటి వాళ్ళతో జాగ్రత్తగా ఉండాలని మన ఓట్లు మన స్వతంత్ర బీసీలకు వేసి రాజ్యాధికార దిశగా బీసీ సమాజం అడుగులు వేయాలని వీరస్వామిగౌడ్ అన్నారు. బీజేపీ మతపరమైన రిజర్వేషన్ తో దొంగ నాటకాలు ఆడుతోందని ముస్లింలలో కొన్ని కులాలు బీసీల లో ఉన్న విషయం తెలిసి మత రాజకీయాలు చేస్తోందని బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే కుట్రలో భాగమే బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు .ఈ సమావేశంలో పొన్నం.భిక్షపతి గౌడ్ జే.కిరణ్ గణపతి రాజ్ కే.నారాయణ జక్కే.రవి గౌడ్, అన్ని బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


## మాజీ ఎమ్మెల్యే జాజాల పరామర్శ



కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/ సెప్టెంబర్13/ అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ శనివారం పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు మండల కేంద్రంలోని అయ్యన్నగారి అనురాధ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసు కొని కుటుంబసభ్యులను పరామర్శించారు అనంతరం బారాస కార్యకర్త భరత్ అక్క అకాల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని కల్పించారు ఆయన వెంట ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్ గుప్త సొసైటీ అధ్యక్షుడు ఏ గుల నర్సింలు ఇమ్రాన్ చాంద్ పాషా బం గారు రాజు బర్కతుల్లా ఖాన్ తదితరులు ఉన్నారు.

## హోమ్‌బౌండ్ హీరో మంచి నటుడు

**హీరోయిన్ జాన్వీ కపూర్ కితాబు**



జాన్వీకపూర్, ఇషాన్ ఖట్టర్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'హోమ్‌బౌండ్' విడుదలకు ముందే ఎన్నో ఘనతలు సొంతం చేసుకుందీ చిత్రం. తాజాగా దీని గురించి జాన్వీకపూర్ ఓ ఇంటర్వ్యూ లో మాట్లాడారు. ఇషాన్ ఖట్టర్‌పై ప్రశంసలు కురిపించారు. ఇది గొప్ప కథ. అందుకే ఈ చిత్రం నా కెరీర్‌కు ఉపయోగ పడుతుందా.. లేదా అని ఆలోచించకుండానే అంగీకరించాను. 'హోమ్‌బౌండ్' చిత్రీకరిస్తున్నప్పుడు ప్రతి సన్నివేశంపైనా ప్రత్యేక దృష్టి పెట్టారు. దీన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించినప్పుడు వచ్చిన ఆదరణ చూశాక ఆశ్చర్యపోయాం. ఇది ప్రేక్షకులపై ఎంత ప్రభావం చూపిందో మాకు అర్థమైంది. అన్నిటికంటే ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఈ సినిమా చేసినందుకు ప్రేక్షకులు నన్ను ట్రోల్ చేస్తారేమో అనే భావన నాకెప్పుడూ రాలేదని జాన్వీకపూర్ అన్నారు. ఇక కేన్స్‌లో ఈ చిత్రానికి లభించిన స్పందన గురించి జాన్వీ మాట్లాడుతూ చిత్రబృందంలోని ప్రతిఒక్కరూ అంతర్జాతీయ గుర్తింపునకు అర్హులని అన్నారు. ఇందులో ప్రధానపాత్రలో నటించిన ఇషాన్ దేశంలోని ప్రతిభావంతులైన నటులలో ఒకడు. కానీ, అతడికి భారతీయ సినిమాలో ఇప్పటి వరకూ సరైన గుర్తింపు రాలేదు. కేన్స్ వేదికపై ఇషాన్‌ను చూడడం, ప్రపంచం అతడి నటనను ప్రశంసించడం చూసి నేనెంతో ఆనందించా. కష్టపడి పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని అర్థమైందని చెప్పారు. ఇద్దరు స్నేహితుల మధ్య అనుబంధం నేపథ్యంలో రూపొందిన చిత్రం 'హోమ్‌బౌండ్'. ప్రముఖ దర్శకుడు నీరజ్ ఘైవాన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో జాన్వీ కపూర్, ఇషాన్ ఖట్టర్, విశాల్ జెత్వా కీలక పాత్రలు పోషించారు. కేన్స్‌లో ప్రదర్శితమై విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఈ సినిమా ఇటీ- వల 'ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్'(ఐఎఫ్ఎఫ్ఎం)లో ఉత్తమ చిత్రంతో పాటు ఉత్తమ దర్శకుడిగా నీరజ్ ఘైవాన్ పురస్కారాన్ని సొంతం చేసుకున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609